

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13 మార్చి 2026 | 13 పేజీలు


# యుద్ధం సెగ...

# హోటల్ రంగం విలవిల




సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పశ్చిమాసియాలో ముదురుతున్న ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తుండగా, ఆ ప్రభావం భారత్‌లోని చిన్న వ్యాపారాల పై తీవ్రంగా పడుతోంది.ఆ యుద్ధ మేఘాలు సామాన్యుడి కడుపు కొడుతున్నాయి. దేశాల మధ్య జరుగుతున్న ఈ పోరు ప్రభావం నేరుగా హోటల్ రంగంపై పడింది.అంతర్జాతీయంగా సరఫరా గొలుసు దెబ్బతినడంతో వంట గ్యాస్ (LPG) కొరత తీవ్రమైంది. ఫలితంగా అనేక హోటళ్లు కార్యకలాపాలు సాగించలేక మూతపడుతుండగా, తెరిచి ఉన్న హోటళ్లలో టిఫిన్ ధరలు సామాన్యులకు అందనంత భారంగా మారాయి.ముఖ్యంగా నగరాల్లో పెద్ద ఎత్తున ఆధారపడే హోటల్ రంగం వంట గ్యాస్ కొరతతో కుదేలవుతోంది. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా మందగించడంతో చిన్న, మధ్య తరహా హోటళ్లలో పొయ్యి వెలగని పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల తాత్కాలికంగా హోటళ్లు మూతపడుతుండగా, మరికొన్ని చోట్ల టిఫిన్ ధరలు భారీగా పెరిగి సామాన్యుడికి భారంగా మారుతున్నాయి.




> - బుకింగ్ కాక..
> ఓటీపీ రాక
> వినియోగదారుల అవస్థలు
> - వంట గ్యాస్ కొరతతో మూతపడుతున్న హోటళ్లు!

2లో

---

### ఎలిగేడు బైపాస్ "డబుల్ రోడ్డు"కు గ్రహణం వీడేదెప్పుడో..!

- ఆగిన నిర్మాణ పనులు - తీరని బైపాస్ రోడ్డు కష్టాలు
- దుమ్ము, ధూళితో ఇబ్బందులు
- చోద్యం చూస్తున్న అధికారులు

సూర్య - ఎలిగేడు (వివరాలు లోపలి పేజిల్లో)

### నేరాల నివారణతో పాటు త్వరితగతిన ఛేదించాలి.

- ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలి.
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

సూర్య జగిత్యాల (వివరాలు లోపలి పేజిల్లో)

### గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలి..

- అభివృద్ధిలో సర్పంచుల పాత్రే కీలకం..
- 99 రోజుల కార్యాచరణలో భాగస్వాములవ్వాలి..
- కలెక్టర్ చిత్రా మిశ్రా

సూర్య తిమ్మాపూర్ (వివరాలు లోపలి పేజిల్లో)

---

## పేద వారి సొంతింటి కలను

# కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది



**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

సూర్య పెగడపల్లి

ప్రతి పేద వాడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సాయిల సూరమ్మ- మునిలకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అన్నారు. మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, సాంకేతిక సమస్యలతో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ బిల్లులు రావడంలేదని సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికీ బిల్లులు వచ్చే విధంగా (మిగతా 2లో)

# ఇసుక లారీల బీభత్సం...

## - ధ్వంసమవుతున్న రహదారులు...

## - వణుకుతున్న రైతాంగం

సూర్య, వీణవంక

మానేరు వాగు నుంచి సాగుతున్న అడ్డూఅదుపు లేని ఇసుక రవాణా వీణవంక మండల ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. రోజుకు వందలాది భారీ లారీలు గ్రామాల గుండా వెళుతుండడంతో మౌలిక సదుపాయాలు దెబ్బతినడమే కాకుండా, ప్రజల (మిగతా 2లో)



# యుద్ధం సెగ....హోటల్ రంగం విలవిల..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా గొలుసులో అంతరాయాలు ఏర్పడడం వల్ల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల అందుబాటు తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. సాధారణంగా వారానికి ఒకసారి సిలిండర్ అందుకునే హోటళ్లకు ఇప్పుడు రెండు వారాలైనా సరఫరా జరగని పరిస్థితి నెలకొంది. దీంతో హోటల్ యజమానులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు సిలిండర్లు కొనాల్సిన పరిస్థితి ఎదురవుతోందని వాపోతున్నారు.ప్రత్యేకించి వీధి పక్కన ఉండే టిఫిన్ సెంటర్లు, చిన్న హోటళ్లు పూర్తిగా గ్యాస్‌పైనే ఆధారపడుతుంటాయి. సిలిండర్ అందకపోతే వ్యాపారం పూర్తిగా నిలిచిపోతుంది. ముందస్తు బుకింగ్ చేసుకున్నా సిలిండర్లు సకాలంలో అందడం లేదని హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లేక పొయ్యి వెలగని పరిస్థితి రావడంతో గత్యంతరం లేక పలు చిన్న, మధ్య తరహా హోటళ్లు తమ వ్యాపారాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో రోజుకు రెండు బ్రైలు మాత్రమే వంట చేసి మిగతా సమయాల్లో హోటళ్లు మూసివేస్తున్న ఘటనలు కూడా కనిపిస్తున్నాయి.మరోవైపు, కొరతను సాకుగా చూపి గ్యాస్ ధరలు పెరగడం, నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు పెరగడంతో హోటల్ యజమానులు టిఫిన్ల ధరలను భారీగా పెంచేశారు. గతంలో రూ. 30 నుండి రూ. 40 ఉన్న ఇడ్లీ, దోశల ధరలు ఇప్పుడు రూ. 50 నుండి రూ. 70 వరకు చేరాయి. సామాన్య మధ్యతరగతి ప్రజలు హోటల్ మెట్లు ఎక్కాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. యుద్ధం ఇలాగే కొనసాగితే హోటల్ రంగంపై ఆధారపడిన వేలాది మంది కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.హోటళ్లలో పనిచేసే వంట మాస్టర్లు, సర్వర్లు, క్లీనింగ్ సిబ్బంది వంటి వేలాది మంది కార్మికుల జీవనోపాధి కూడా ప్రమాదంలో పడుతోంది. వ్యాపారం తగ్గిపోవడంతో కొంతమంది యజమానులు కార్మికులను తాత్కాలికంగా ఇంటికి పంపుతున్నారని తెలుస్తోంది.




**- బుకింగ్ కాక.. ఓటీపీ రాక వినియోగదారుల అవస్థలు**

సిలిండర్ల నిల్వలు తగ్గడం, మరోవైపు ముందస్తు బుకింగ్‌లు ఒక్కసారిగా పెరగడంతో గ్యాస్ కంపెనీల సర్వర్లు మొరాయిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా డొమెస్టిక్ గ్యాస్ బుకింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారులకు సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. యాప్‌లలో, ఆన్‌లైన్‌లో బుకింగ్ కాకపోవడంతో గృహిణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ కష్టపడి బుకింగ్ పూర్తి చేసినా, సిలిండర్ డెలివరీ ప్రక్రియలో కొత్త నిబంధనలు చుట్టుముడుతున్నాయి. ప్రస్తుతం గ్యాస్ సరఫరాను పూర్తిగా 'ఓటీపీ' (ఆగా) విధానానికే పరిమితం చేయడంతో, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు మెసేజ్ రాక డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. "డబ్బులు చెల్లించినా, సిలిండర్ చేతికి అందడం లేదు. సర్వర్ సమస్యల వల్ల కనీసం బుకింగ్ కూడా కావడం లేదు" అని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రభుత్వ జోక్యం అవసరం...**

హోటల్, వ్యాపార వర్గాలు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కమర్షియల్ ఎల్‌పీజీ సరఫరాను క్రమబద్ధీకరించాలని కోరుతున్నాయి. చిన్న హోటళ్లకు సబ్సిడీ లేదా ప్రత్యామ్నాయ ఇంధన సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. యుద్ధ ఉద్రిక్తతలు మరింత కాలం కొనసాగితే హోటల్ రంగం మాత్రమే కాకుండా దీనిపై ఆధారపడిన సరఫరాదారులు, కార్మికులు, చిన్న వ్యాపారాలపై కూడా తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉంది.ఉద్రిక్తతల కారణంగా చమురు రవాణా మార్గాల్లో అనిశ్చితి పెరగడం, ఇన్సూరెన్స్ ఖర్చులు పెరగడం, షిప్పింగ్ ఆలస్యాలు వంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయి. ఇవి కొనసాగితే గ్యాస్, ఇంధన ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**- వ్యాపారస్తులకు ఊరట..**
**2 రోజుల్లోనే గ్యాస్ డెలివరీ!**

ఎల్‌పీజీ కొరతతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులు, హోటల్ యజమానులు, సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరాను మెరుగుపరచేందుకు ఉత్పత్తిని 20 శాతం పెంచడంతో పాటు, వినియోగదారులు బుక్ చేసిన రెండు రోజుల్లోనే సిలిండర్ డెలివరీ అయ్యేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.ప్రస్తుతం గ్యాస్ కొరత కారణంగా అనేక ప్రాంతాల్లో హోటళ్లు, చిన్న వ్యాపారాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. చమురు దిగుమతుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు, త్వరలోనే రెండు భారీ ఎల్ఎన్‌జీ కార్గోలు భారత్‌కు చేరుకోనున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ఈ చర్యలతో గ్యాస్ సరఫరా త్వరలోనే సాధారణ స్థితికి చేరుకుని వ్యాపారస్తులు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గే అవకాశముందని అధికారులు భరోసా ఇచ్చారు.

# ఇసుక లారీల బీభత్సం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.

**- అస్తవ్యస్తంగా రహదారులు...**

ముఖ్యంగా రెడ్డిపల్లి నుంచి పోతిరెడ్డిపల్లి వెళ్లే ప్రధాన రహదారి ఇసుక లారీల ధాటికి పూర్తిగా ధ్వంసమైంది. పెద్ద పెద్ద గుంతలు పడడంతో ప్రయాణికులు, గ్రామస్తులు కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. ఇరుకైన రోడ్లపై భారీ వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ నిలిచిపోయి గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారు.

**- రైతుల్లో భయాందోళన... పంటలకు నష్టం...**

పంట పొలాలకు వెళ్లే రైతులు లారీల వేగాన్ని చూసి బెంబేలెత్తిపోతున్నారు. "పొలానికి వెళ్తే తిరిగి క్షేమంగా ఇంటికి వస్తామో లేదో" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీల వల్ల రేగుతున్న దుమ్ము పొలాల్లో చేరి పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అటు శ్రమ వృథా అవుతూ, ఇటు పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. ?రోడ్డు పక్కన ఉన్న ఇళ్లలోకి నిరంతరం దుమ్ము, ధూళి చేరుతుండడంతో స్థానికులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు.

**- ప్రజల డిమాండ్...**

"ప్రభుత్వానికి ఇసుక వల్ల వచ్చే ఆదాయం కంటే, ఇక్కడ జరుగుతున్న ఆస్తి, ప్రాణ నష్టం చాలా ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలి. వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టి, ఇసుక రవాణా కోసం ప్రత్యేకంగా బైపాస్ రహదారిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు."

# పేద వారి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇండ్ల బిల్లుల చెల్లింపులో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోని డబ్బులు జమ అవుతుందన్నారు. వచ్చే ఏప్రిల్ మాసంలో మరి కొంత మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల అందజేస్తామని, పేద వాడి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందని అన్నారు. గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కళ్యాణ మండప, వంటశాల నిర్మాణానికి నెల రోజుల్లో నిధులు మంజూరుకి తన వంతుగా సహకరిస్తానని, పురాతన ఆలయానికి భక్తులు రావడానికి కావలసిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, సర్పంచులు మొకినపల్లి గోపాల్, రమేష్ నాయక్ ఉప సర్పంచ్ ఎద్ల శ్యాంసుందర్ రెడ్డి, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఏఈ జ్యోతి పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ నాయకులు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్ శ్రీరామ్ అంజయ్య, మేక రాయమల్లు, తడగొండ శ్రీలత, సంకినపల్లి రాధ, పచ్చిమట్ల భాగ్య, అక్కెం గంగాధర్, సాయిళ్ళ రాకేష్, దీకొండ మహేందర్ బొద్దు రమేష్, బుర్ర తిరుపతి, రమేష్, అనిల్ లింగాల తిరుపతి, కుంటాల విష్ణు, కొత్తూరు విష్ణు కుంటాల బాబు, ముంజ మధుకర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగు సతీష్ మృతికి దుద్దిల్ల శ్రీధర్ బాబు.. .ఏసీపీ లే కారణం

- సొంత పార్టీ కార్యకర్త సమస్యను ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోలే
- ఏసీపీ రమేష్ ఇబ్బందులకు గురి చేయడంతోనే సతీష్ ఆత్మహత్య
- పద్ధతి మార్చుకోని పోలీసుల పేర్లు పింక్ బుక్కులో రాసి పెడ్తున్నం
- సతీష్ కుటుంబానికి అండగా ఉంటం..న్యాయం జరిగే వరకు పోరాడుతం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పెరుగు సతీష్ మృతికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్, రామగుండం ఏసీపీ మడత రమేష్ కారణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంథని పట్టణంలోని పోస్టుమార్టం గది వద్ద ఉన్న సతీష్ మృత దేహాన్ని సందర్శించి, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పెరుగు సతీష్ 25రోజుల క్రితం రామగుండం ఏసీపీ మడత రమేష్ పిలిచి ఇబ్బందులకు గురి చేయడం మూలంగా పురుగుల మందు సేవించి 25రోజులు ఆస్పత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందడని ఇది దురదృష్టకరమైన సంఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైతే అమ్మాయి ఇబ్బంది పెడుతుందని చెప్పిందో ఆ ఆమ్మాయి లేకుండానే ఏసీపీ ఏకపక్షంగా ఇబ్బంది పెట్టడం మూలంగానే తమ్ముడు మందు సేవించడని సతీష్ అక్కయ్య చెబుతోందన్నారు. పోస్టుమార్టం వద్దకు మృతదేహాన్ని తీసుకువచ్చి ఉదయం తొమ్మిది అవుతున్నా ఇప్పటి వరకు ఎస్ ఐ రాలేదని దరఖాస్తు తీసుకోవడం లేదని, మేం చెప్పినట్లే దరఖాస్తు రాసి ఇవ్వాలని రామగుండం పోలీసులు హుకూం జారీ చేస్తున్నట్లు ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రామ గుండం పోలీసులను అనేక మార్లు హెచ్చరించామని, మీరు ఉద్యోగులు ఉద్యోగం చేసుకోవాలే తప్ప రాజకీయాలు చేయవద్దని చెప్పినం అని, పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయాలని బోర్డులు పెట్టుతామని ఇప్పటికే హెచ్చరించామని, అయితే ప్రజలకు తెలియాలనీ, ప్రజల్లో చైతన్యం రావాలని చూస్తున్నమని, ప్రజల్లో అవగాహన వచ్చేవరకు ఆగుతున్నామని అన్నారు. అమాయకుల చావులకు కారణమవుతున్న వారిని ఎవరిని వదిలిపెట్టమని, రామగుండం ఏసీపీ, మంథని సీఐలు ఎక్కడ ఉన్నావారిపై చర్యలు తప్పవని, వారి పేర్లు పింక్ బుక్కులో రాసిపెట్టుకున్నమన్నారు. నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన తమ్ముడు ఆడిచ్చినట్లు ఆడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి జెండా మోసి మంత్రి పదవి రావడానికి తన రక్తాన్ని దారపోసి కుటుంబాన్ని పక్కకు పెట్టి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్త ఇలాంటి పరిస్థితుల్లో ఉంటే మంథని ఎమ్మెల్యే శ్రీధర్ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బతికుంటే ఓటుగా వాడుకోవచ్చని, చనిపోతే దేవుడికి అప్పజెప్పారని పెద్దలు చెప్తుంటారని, పెరుగు సతీష్‌ను దుద్దిళ్ల శ్రీధర్‌ది అదే ఆలోచన అని, ఆయన కుటుంబం నీచమైన ఆలోచన, నైజం బయటపడాలన్నారు. ఓ బీసీ బిడ్డగా ఈ మట్టిలో పుట్టిన తాను ఈ సమాజాన్ని చూసి పెరిగానని, తాను పదవుల



కోసం ఓట్ల కోసం పని చేయడం లేదన్నారు. మా సమాజాన్ని ఓట్ల కోసం దుద్దిళ్ల కుటుంబం ఎలా వాడుకుంటుందో అర్థం అయ్యేలా పోరాటం చేస్తానని అన్నారు. ఇటీవల సూరారంలో రామకృష్ణ అనే వ్యక్తి చనిపోతే అక్కడి డీఎస్పీ అవహేళనగా మాట్లాడిండని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30ఏండ్ల అనుభవం ఉన్న ప్రజాప్రతినిధిగా మాట్లాడితే ఆ అధికారి సదరు వ్యక్తి చావుకు విలువ లేకుండా మాట్లాడిండని, ఇంత దారుణంగా పోలీస్ వ్యవస్థ ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మాత్రమే రాజకీయ కుట్రలో పోలీసుల అరాచకాల్లో చనిపోతాండ్లని, ఇక్కడ సతీష్ చావుకు దుద్దిళ్ల శ్రీధర్ ఆయన కుటుంబం పోలీసు యంత్రాంగమే కారణమన్నారు. తక్షణమే పోలీసులు బాధితుల దరఖాస్తును స్వీకరించి విచారణ చేపట్టాలని, అలాగే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ సైతం తక్షణమే స్పందించి పోలీసులు జోక్యంపై సమాధానం చెప్పాలన్నారు.అవసమైతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, సతీష్ కుటుంబానికి అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 13 మార్చి 2026




# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - వేములవాడలో సీఐటీయూ భారీ ర్యాలీ

**సూర్య, వేములవాడ**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ సీఐటీయూ గురువారం వేములవాడ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీ సినారె కళామందిర్ నుంచి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసం వరకు ర్యాలీ గ్రామపంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు.

**- వినతిపత్రం అందజేత**

ఎమ్మెల్యే ర్యాలీ సమయంలో అందుబాటులో లేకపోవడంతో, ఆయన పీఏ గోలి శ్రీనివాస్‌కు కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిందన్నారు.




**- గత ప్రభుత్వాల పై ఆవేదన**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కెసిఆర్‌కు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కారమైలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, కనీస వేతనాన్ని రూ. 26 వేలుగా పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.

**- ప్రధాన డిమాండ్లు**

రెండో పీఆర్సీలో చేర్చడం,ఉద్యోగ భద్రత కల్పించడం,పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు,ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగే అన్ని బెనిఫిట్స్,విధుల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 30 లక్షల నష్టపరిహారం,చదువుకున్న మున్సిపల్ సిబ్బందిని సహాయ కార్యదర్శులుగా నియమించడం, ఎన్నికల తర్వాత కూడా మున్సిపల్ శాఖ మంత్రి సీతక్క, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలతో సమస్యలు చర్చించినప్పటికీ స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలు చేపడతామని, ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోసం చేసిన కేసులో కోర్ట్ శిక్ష విధింపు

## - వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం చేసిన కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.వివరాల ప్రకారం.. హన్మాజిపేట గ్రామానికి చెందిన కనపర్తి నారాయణ, 2006 వ సంవత్సరంలో వెగ్గలం రవికాంత్, దేవరపల్లి సంజీవ రెడ్డి అనే వ్యక్తులు "ఉషా ఎయిర్‌లైన్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సంస్థను స్థాపించామని చెప్పి, డైరెక్టర్ కోటా కింద షేర్లు తీసుకుంటే మూడు సంవత్సరాల్లో పెట్టుబడిని మూడు రెట్లు చేస్తామని నమ్మించి మోసం చేశారు. వారి మాటలు నమ్మి ఫిర్యాదుదారు సహా 24 మంది రైతులు అప్పులు చేసి మొత్తం రూ. 27,00,000 పెట్టుబడి పెట్టారు. గడువు పూర్తైన తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పటికీ నిందితులు వివిధ కారణాలు చెప్పి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదు అందడంతో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 204/2014 కింద ఐపీసీ సెక్షన్ 420 ఆర్/డబ్ల్యు 34 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేయగా, వేములవాడ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కె. జ్యోతిర్మయి విచారణ అనంతరం నిందితులు వెగ్గలం రవికాంత్, దేవరపల్లి సంజీవ రెడ్డిలకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున జరిమానా, ఫిర్యాదుదారుడికి ఇద్దరు నిందితులనుండి చెరొక రూ. 1,00,000, మొత్తంగా రూ. 2,00,000/- పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు.ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి విక్రాంత్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారిగా వేములవాడ రూరల్ సీఐ సిహెచ్ దేవారెడ్డి వ్యవహరించారు. వేములవాడ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి హెచ్ వెంకట్రాజం పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జరిగింది. కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ గా పిసి 414 బి. రమేష్, సిఎంఎస్ ఎస్ఐ కె శ్రావణ్ (ఆర్ఎస్ఐ ఆఫ్ పోలీస్) ప్రాసిక్యూషన్ తరఫున సహకరించి నిందితులకు శిక్ష పడేలా, బాధిలకు న్యాయం జరిగే విధంగా కృషి చేసినందుకు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాదయాత్ర విజయవంతం చేయాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ పిలుపు**

**సూర్య, గంభీరావుపేట**




గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఇన్చార్జ్ గంగాడి మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు.కరీంనగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృతజ్ఞతగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మార్చి 14న శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం నుండి కొండగట్టు అంజన్న (హనుమాన్) దేవస్థానం వరకు ప్రతిష్టాత్మక 'అంజన్న ఆశీర్వాద పాదయాత్ర' చేపట్టనున్నారని,ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు తోట్ల మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింలు, దేవరాజు, నాయకులు డాక్టర్ సత్యనారాయణ, దేవరాజు, రవీందర్, నర్సింలు, దేవేందర్ యాదవ్, రవీందర్ నాయక్, ఎల్లం నరేష్, భాస్కర్ నాయక్, రాజు, తిరుపతి, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాచారం పాఠశాల విద్యార్థులకు విబిఆర్ ఫౌండేషన్ ప్యాడ్లు,స్కేల్,పెన్నుల అందజేత

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు విబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాడే భాస్కర్ రెడ్డి ప్యాడ్లు,పెన్నులు,స్కేల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి అందరు ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు ల్యాబ్,లైబ్రరీ గదులు శిథిలావస్థలో ఉన్నట్లు అతని దృష్టికి తీసుకుపోగా నెల రోజుల్లో మరమ్మతు పనులను చేపట్టి ఉపయోగంలోకి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఉప సర్పంచ్ అనిత విక్రం,వాడే దేవరెడ్డి,వార్డ్ మెంబర్లు వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉప ప్రధాన అర్చకులకి అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు

**సూర్య,వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధాన అర్చకులుగా పని చేస్తున్న ఐదుగురు ఉద్యోగులకు అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు చేస్తూ ఆలయ ఈవో రమాదేవి ఉత్తర్వులను జారీ చేశారు.టైం స్కేలు పొందిన ఉప ప్రధాన అర్చకులలో పారువెల్లి భాను,కేశన్నగారి శ్రీకాంత్, చంద్రగిరి శరత్,నమిలికొండ రాజేశ్వర శర్మ, కటుకూరి వెంకటయ్యలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్ గారి సురేష్, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను అందించాలి

**- కడారి రాములు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



అంగన్వాడీ టీచర్లు, ఆయాలు రిటైర్ అయ్యి రెండు సంవత్సరాలు గడిచిపోయినా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందివ్వకుండా కాలయాపన చేస్తున్నార ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు గురువారం సిరిసిల్ల కార్మిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ ఆయా పోస్టులను భర్తీ చేయ కుండా కాలయాపన చేస్తున్నారని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి ఆయా టీచర్‌ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధురాలికి అంత్యక్రియలు

**సూర్య తంగళ్ళపల్లి**



బి వై నగర్‌కు చెందిన అనాధ వృద్ధురాలు సుంకే రామవ్వను సిరిసిల్ల జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం ఆదేశాలతో తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్‌లోని అమ్మ అనాధాశ్రమంలో చేర్పించుకున్నారు. గురువారం రోజున ఆమె సహజ మరణం పొందడంతో ఆమె దూరపు బంధువులను పిలిచి అంత్యక్రియలు చేశామని అధికారులు తెలిపారు. గడ్డం కృష్ణవంశీ, దిలీప్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, మృతురాలి బంధువులు అంత్యక్రియలో పాల్గొన్నారు.

## రుద్రంగికి చేరిన గోదావరి జలాలు

**సూర్య రుద్రంగి**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరువతోనే రుద్రంగి గ్రామానికి గోదావరి జలాలు వచ్చాయని ఎఎంస చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణలు అన్నారు. గురువారం రుద్రంగి గండి వేంకటేశ్వర ఆలయం నుండి కాలువ ద్వారా గోదావరి జలాలను నాగారం చెరువులోకి విడుదల చేయగా గోదావరి జలాలకు నాయకులతో కలిసి ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పొలాలకు ఎల్లంపెల్లి నీరు విడుదల చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రుద్రంగి గ్రామానికి నీటిని విడుదల చేపించారని తెలిపారు. రుద్రంగి గ్రామ ప్రజల తరుపున ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గట్ల మీనయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 13 మార్చి 2026




# చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యం

## - క్రీడా మైదానాల అభివృద్ధికి మరింత కృషి - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో తెలంగాణ యూత్ స్పోర్ట్స్ అథారిటీ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అస్మిత ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అస్మిత లీగ్ పోటీలను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బి ఎస్ లతలు ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం క్రీడా స్పూర్తి పెంపొందిస్తాయన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడల అభివృద్ధికి అనునిత్యం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందనీ,




తెలిపారు జగిత్యాల వివేకానంద ఇండోర్ స్టేడియంలో బాక్సింగ్, షటిల్ తదితర క్రీడలకు క్రీడాకారుల కోసం అన్ని వసతులను కల్పించడం జరిగిందన్నారు. క్రీడల అభివృద్ధికి గత ప్రభుత్వంలో చేపట్టిన పనులకు పాత బకాయిలు 30 లక్షల వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చెల్లించడం జరిగిందనీ, ముఖ్యమంత్రి క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.ఇటీవల బాక్సింగ్ క్రీడలో ఉత్తమ పథకాలు సాధించిన విద్యార్థిని నీట్ పరీక్షలో సీటు సాధించడం హర్షణీయమన్నారు. జగిత్యాల మున్సిపల్, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో క్రీడ మైదానాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నేటి సమాజంలో చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యం అన్నారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రవి కుమార్, కౌన్సిలర్ అరవ లక్ష్మీ, సిరిసిల్ల శ్రీనివాస్,విద్యార్థులు, పిఈటిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శం ఆ యువకుడు...

## - ప్రమాదకర మలుపుల వద్ద కుంభాకార అద్దం ఏర్పాటు

**సూర్య, రాయికల్**

గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఒక మంచి ఆలోచనతో ముందడుగు వేసి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు ఇటిక్యాల గ్రామ యువకుడు కొక్కు రంజిత్.గ్రామానికి చెందిన కొక్కు రంజిత్ ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద తరచూ జరిగే ప్రమాదాలను నివారించేందుకు కుంభాకార ట్రాఫిక్ అద్దాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు వచ్చాడు.ఇందుకోసం ఆయన ఒక కుంభాకార అద్దాన్ని గ్రామ సర్పంచ్‌కు అందజేశారు. గ్రామ ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చొరవకు గ్రామస్థులు ఆయనను అభినందించారు. కుంభాకార ట్రాఫిక్ అద్దాలు రోడ్డు భద్రతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, పాలి



కార్బోనేట్ లేదా యాక్రిలిక్ వంటి మన్నికైన పదార్థాలతో తయారు చేసిన ఈ అద్దాలు బ్లైండ్ మలుపులు,రోడ్డు కూడళ్ల వద్ద ఏర్పాటు చేయబడతాయని,ఇవి సుమారు 160 డిగ్రీల వరకు వైడ్ యాంగిల్ వ్యూ అందిస్తూ డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలు,పాదచారులు లేదా ఇతర అడ్డంకులను ముందుగానే గుర్తించేందుకు సహాయపడతాయని యువకుడు తెలిపారు.దీంతో ప్రమాదకరమైన మలుపుల వద్ద ఢీకొనే ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని,గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ మంచి ఆలోచనకు గ్రామస్థులు కొక్కు రంజిత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో రోడ్డు భద్రతను పెంపొందించడమే కాకుండా, యువతలో సామాజిక బాధ్యతను కూడా పెంచుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం యువత ముందుకు రావడం ఆనందకరమైన విషయం అని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, నాయకులు మర్రిపెల్లి శ్రీనివాస్, బోగ రాజు, రొట్టె శ్రీధర్, నల్లపు అంజయ్య, సోమ అంజిరెడ్డి, కంటే నాగభూషన్, రవి, భూయయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్

**సూర్య, వెల్గటూర్**

అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్ సూచించారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం అన్నప్రసన, అక్షరాబ్యాస కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రసన, అక్షరాభ్యాసం చేయించి మాట్లాడారు.గ్రామ అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమన్నారు. చిన్న పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలలో పోషకాహారం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్నా పౌష్టికాహార పథకాలను సద్వినియోగం చేసుకో



వాలని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల విషయంలో ఎల్లప్పుడూ మా సహకారం ఉంటుందని చెప్పారు.అంగన్వాడీ సీడీపీఓ వాణిశ్రీ మాట్లాడుతూ రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన పిల్లలను ఖచ్చితంగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలన్నారు.చిన్న పిల్లల మెదడుపై ఒత్తిడి పడకుండా సులువుగా అక్షరాలు నేర్పించడం,పిల్లల బరువు తక్కువ ఉండి అనారోగ్యానికి గురైనచో వారికి సరైన పోషకాహారంతో పాటు సలహాలు,సూచనలు అందిస్తూ అమ్మలా లాలిస్తూ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి అంగన్వాడీ టీచర్స్ అండగా ఉంటారని చెప్పారు.6నెలలు నిండిన తర్వాత చిన్నారుల ఆహార అలవాట్లపై తల్లులకు, గర్భిణులకు పలు సూచనలు చేశారు.నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాన్ని అంగన్వాడీ టీచర్స్ అన్నమానేని జయశ్రీ,పిట్టల ఉమాదేవిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వప్న, ఉపసర్పంచ్ అల్లునూరి సత్యం,పంచాయతీ సెక్రెటరీ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు ఎట్టెశీ నర్సయ్య, బక్కశెట్టి మహేష్, తరాల శివకుమార్, ఎదునూరి భాగ్యలక్ష్మి,కూస శైలజ,చెంద్యాల అనసూయ, గౌరు తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగయ్య, అంగన్వాడీ టీచర్స్ అన్నమానేని జయశ్రీ,పిట్టల ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఆయాలు,మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## వాల్టా చట్టంపై సర్పంచులకు అవగాహన

**సూర్య జగిత్యాల అర్బన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం వాల్టా చట్టంపై సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ అవగాహన కల్పించారు. జగిత్యాల ఫారెస్ట్ కాంప్లెక్స్‌లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం



చేయటం జరిగింది.

## హోటల్లు, రెస్టారెంట్లపై పౌర సరఫరాల శాఖ సిబ్బంది దాడులు

**- 22 సబ్సిడీ సిలిండర్ల స్వాదీనం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు హోటల్లు, రెస్టారెంట్లపై పౌర సరఫరాల శాఖ సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య వ్యాపార అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్నారనే పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి 22



సబ్సిడీ సిలిండర్లను పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ వాణిజ్య అవసరాలకు సబ్సిడీ సిలిండర్లను వాడితే కఠిన చర్యలు తీదుకుంటామని హెచ్చరించారు.

## నరసింహులపేటలో కేంద్ర బృందం పర్యటన

**సూర్య పెగడపల్లి**

మండలంలోని నరసింహునిపేట గ్రామం పేదరిక పేదరిక నిర్మూలన, జీవనోపాదుల పెంపు కేటగిరీలో భాగంగా జాతీయ



పంచాయితీ స్థాయి అవార్డుకు ప్రతిపాదించారు. గ్రామాన్ని గురువారం కేంద్ర బృందం తారాచందర్, అండర్ సెక్రటరీ క్షేత్రస్థాయి బృందం పర్యటించగా, ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్ సంధి రాజమణి మల్లారెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. కేంద్ర బృందం ప్రజలతో ప్రత్యక్షంగా సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో పరిశీలించిన అంశాలు, ప్రజల జీవన ప్రమాణాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మోహన్, ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి పద్మ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి విద్యార్థుల ఉపకారవేతనాలు విడుదల

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2024-25వ విద్యా సంవత్సరమునకు గాను జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఎస్సి విద్యార్థుల ఉపకార వేతనాల నిధులు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ నిధులు విడుదలయ్యాయన్నారు. కేంద్రం 60% వాటా కింద విద్యార్థులకు రూ.1,00,57,065 జమ చేయగా, రాష్ట్రం ప్రభుత్వ 40% వాటా కింద విద్యార్థులకు రూ.95,36,870 విడుదల చేసిందని వివరించారు. మొత్తంగా జగిత్యాల జిల్లాలోని 1,267 మంది విద్యార్థుల ఖాతాల్లో రూ.1,95,93,935 జమ చేసినట్లు తెలిపారు.

## డిజిటల్ లావాదేవీలపైన అవగాహన కలిగి ఉండాలి

**సూర్య సారంగాపూర్**

ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకట్ రెడ్డి అన్నారు.



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డిజిటల్ పేమెంట్స్, డిజిటల్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అనధికార ఓ.టి.పి లకు ఎవరు స్పందించవద్దని తెలిపారు. జగిత్యాల ఫైనాన్సియల్ ఇంక్లూషన్ మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసేప్పుడు సరిచూసుకోవాలన్నారు. ఎవరు కూడా మ్యూల్ అకౌంట్‌గా మారవద్దని బ్యాంక్ సంబంధిత విషయాలను వివరించారు. టీ.జీ.బీ బ్యాంకు సిబ్బంది, ఎఫ్.ఎల్.సి మధు సుధన్, సీ.ఎఫ్.ఎల్ సిబ్బంది విజయ్ కుమార్, సౌజన్య, వనజలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శుక్రవారం 13 మార్చి 2026



# ఎలిగేడు బైపాస్ "డబుల్ రోడ్డు" కు గ్రహణం వీడేదెప్పుడో..!

## - ఆగిన నిర్మాణ పనులు - తీరని బైపాస్ రోడ్డుకష్టాలు
## - దుమ్ము, ధూళితో ఇబ్బందులు - చోద్యం చూస్తున్న అధికారులు

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన బైపాస్ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలకు కష్టాలను మిగులుస్తున్నాయి. గ్రామంలోని జమ్మినుయ్యి నుండి సుల్తాన్‌పూర్ గ్రామ శివారు వరకు వెడల్పు నోచుకోని రోడ్డుచేపట్టిన ఈ డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.6 కోట్ల నిధులను మంజూరు చేసి పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించింది. ప్రస్తుతం రోడ్డు వెడల్పు పనులు పూర్తికాకపోవడంతో ఇరువైపులా బీటీ రోడ్డు నిర్మాణం చేసీ గ్రామం మధ్యలో పనులను నిలిపివేశారు. మూడు మాసాలు గడిచిపోయిన ప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంతో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో రహదారి గుంతలు, మట్టితో అస్తవ్యస్తంగా ఉండి వాహనాల రాకపోకల వల్ల దుమ్ము, ధూళితో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది.

**- రోడ్డు వెడల్పు అయ్యేదెప్పుడో...?**

గ్రామం నుండి వెళ్లే బైపాస్ డబుల్ రోడ్డు నిర్మాణంలో రోడ్డు వెడల్పుకు పట్టిన గ్రహణం విడడం లేదు.ఆరు మాసాలు గడిచిపోయినప్పటికీ అధికారులు, నాయకులు ఎలాంటి కార్యాచరణను



చేపట్టిన దాఖలాలు లేవనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కాంట్రాక్టర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో కాలువలు మట్టితో నిండి మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి బయటకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు పేర్కొంటున్నారు.

**- రోడ్డు ప్రక్కన ప్రమాదంగా ఉన్న ఒర్రె...**



జమ్మినుయ్యి నుంచి కొంతమేర నిర్మించిన ఈ రహదారి పక్కన ఉన్న ఒర్రె ప్రమాదకరంగా ఉంది. తారురోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ లోతైన ఒర్రెను ఆనుకొని ఉన్న రహదారి వెంట ఎలాంటి ఏర్పాట్లను చేయకుండా కనీసం దిమ్మెలను నిర్మించలేదు. ఈ రహదారి పై నిత్యం రాత్రింబవళ్ళు బస్సులు, ఇసుక ట్రాక్టర్లు, పాఠశాలల బస్సులు, ద్విచక్ర వాహనాలు నడుస్తున్నాయి. ఏమాత్రం అజాగ్రత్తగా వాహనాలను నడిపిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ముందస్తు చర్యలు తీసుకొని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇన్ని సమస్యలతో కూడిన రోడ్డులో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

**- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...**
**కప్పల ప్రవీణ్ సర్పంచ్, ఎలిగేడు**



గ్రామ ప్రజలు, అధికారుల భాగస్వామ్యం, నాయకుల సహకారంతో ఈ రోడ్డు వెడల్పు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే అధికారులు సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించడం జరిగింది. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహవాసులను కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నాము.త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తాం.

## ఇన్ఫోసిస్ కంపెనీ వారిచే జనరేటివ్ ఏఐపై వర్క్ షాప్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు జనరేటివ్ ఏఐ అను అంశంపై 15 రోజులపాటు వర్క్ షాప్‌ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ ధనుష్ మాట్లాడుతూ కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. శిక్షణ తరగతులు 15 రోజుల పాటు నిర్వహించామని మరియు విద్యార్థులు అందరూ సర్టిఫికేషన్ కోర్సులో ఉత్తీర్ణత సాధించారని అభినందించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో 100% ప్లేస్మెంట్ లక్ష్యంగా అత్యుత్తమ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, వర్క్ షాప్ నిర్వహణకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కన్నం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి కామణి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ బోనాల వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల గ్రామంలో గురువారం వైభవంగా పోచమ్మ బోనాల వేడుకలు నిర్వహించారు. డప్పు చప్పులతో బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకమ్మ, బిజెపి నాయకు లు పర్స సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై జిల్లా స్థాయి వర్క్‌షాప్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యాశాఖ ఆధ్వర్యంలో 'ప్రహరీ క్లబ్స్' తరపున మాదకద్రవ్యాల నివారణపై జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సమాజంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడం, విద్యార్థులను వీటి బారి నుండి రక్షించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాఠశాల దశ నుండే విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. గంజాయి ప్రభావం విద్యార్థుల భవిష్యత్తును ఎలా దెబ్బతీస్తుందో దృశ్యరూపంలో వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ వర్క్‌షాప్ లో జిల్లాలోని 20 పాఠశాలల నుండి ఒక్కో స్కూల్ తరపున ఒక ఉపాధ్యాయుడు ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి. కవిత (GCDO), ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం గౌడ్, ఓదెల మోడల్ స్కూల్ టిజిటి టి. సంపత్ కుమార్ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, యాంటీ నార్కోటిక్ డ్రగ్ సిఐ ఎం. రాజ్‌కుమార్, ఈగల్ టీం పోలీసులు హాజరై చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంఈఓ పి. సురేందర్ కుమార్, ముత్తారం ఎంఈఓ హరిప్రసాద్, రాగినేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. అగయ్య, వివిధ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.



## స్పందన పాఠశాలలో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**





2025-26 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యా ర్థినీ, విద్యార్థుల వీడ్కో లు సమావేశం స్పం దన పాఠశాల ఆవర ణలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ-2 ఎస్ఓటు జీఎం రాముడు జిల్లా ట్రస్మా పాఠశాలల అధ్యక్షులు అబ్బు కేశవరెడ్డి హాజరై ప్రసంగించారు.విద్యార్థులు పరీక్షలపై స్పష్టమైన ప్రణాళికతో కృషి చేసి, తల్లిదండ్రులు గురువులకు మంచి పేరు తీసుకురా వాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతర సాధన చేయాలని, పరీక్షల సమయంలో డిజిటల్ ఫాస్టింగ్ టీవీ, మొబైల్ తదితరాలను పక్కన పెట్టడం పాటించాలని తెలిపారు.అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అతిథులు ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, వనిత, అమల, సుహాసిని, మాధవి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## గౌర్రె కాపరుల సమస్యల పరిష్కారం కోసం గొంగడి ధర్నా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం రోజున కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వినూత్నన నిరసన కార్యక్రమం 'గొంగడి ధర్నా'ను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, మండల అధ్యక్షులు చంద్రమౌళి యాదవ్‌తో కలిసి మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో గొర్రెల కాపరులు తమ సంప్రదాయ వస్త్రమైన గొంగడి ధరించి 23న కలెక్టరేట్ వద్దకు చేరుకొని కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. గొర్రెల కాపరులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి నివేదించేలా ధర్నాకు గొర్రెకాపురులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. మార్కెట్ స్థలాల పరిరక్షణ, గొర్రెల పెంపకానికి సంబంధించిన సబ్సిడీలు, పశువైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్స్‌తో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా శాంతియుతంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల గొర్రెల కాపరులు, రైతులు, సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా గొర్రెల కాపరుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## 10వ తరగతి పరీక్షలకు 249 మంది విద్యార్థులు

**- ఎంఈఓ ఎనగందుల కొమురయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో వాణి స్కూల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని రామగిరి మండల ఎంఈఓ ఎనగందుల కొమురయ్య తెలిపారు. ఈ సెంటర్ లో 249 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయని, వాణి స్కూల్ సెంటర్ లో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. కల్వచర్ల లోని జడ్పీహెచ్ఎస్-27, నాగేపల్లి జడ్పీహెచ్ఎస్-34, బేగంపేట జడ్పిహెచ్ఎస్-19, రామగిరి కేజీబీవీ-40, కృష్ణవేణి స్కూల్-46, ప్రగతి స్కూల్-18, వాణి స్కూల్-54, కాకతీయ పాఠశాల-11 తో మొత్తం 249 మంది విద్యార్థులు పరీక్ష రాయడం జరుగుతుందని తెలిపారు. ఈ సెంటర్ కు సిఎస్‌గా రొంపికుంట హెడ్ మాస్టర్ ఎం.నిర్మల జ్యోతి, డివోగా భరత్ రెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు.



# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**- కలెక్టర్ బి. సత్య ప్రసాద్ - కోరుట్లలో శ్మశానవాటిక, డంపింగ్ యార్డ్ తనిఖీ**

**- 99 రోజుల ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి**

**సూర్య, కోరుట్ల**



పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన కోరుట్ల పట్టణ కేంద్రంలో పర్యటించి, 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యాచరణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**- చెత్త సేకరణలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి**

పట్టణంలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న చెత్త వేరు చేసే ప్రక్రియను నిశితంగా గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్తను సమయానికి సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరిసర ప్రాంతాల్లో దుర్వాసన రాకుండా, కాలుష్యం కలగకుండా పర్యావరణ హితమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**- శ్మశానవాటికలో మౌలిక సదుపాయాల కల్పన**

అనంతరం పట్టణంలోని శ్మశానవాటికను సందర్శించిన కలెక్టర్, అక్కడ అందుబాటులో ఉన్న నీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రజలు నిత్యం ఉపయోగించే ప్రదేశం కావడంతో శ్మశానవాటికలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని, అవసరమైన చోట సదుపాయాలను వెంటనే మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు.

**- ప్రజా పాలన లక్ష్యమే ముఖ్యం**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి కార్యక్రమ లక్ష్యాలను సాధించేందుకు అధికారులు నిరంతరం శ్రమించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణ, పారిశుధ్యం మెరుగుపర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'ఖని' లో ఉగాది రోజున మాదిగ సమాజ బోనాల వేడుక

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలో మొట్టమొదటిసారిగా ఉగాది పండుగ సందర్భంగా మాదిగ సమాజ బోనాల వేడుక ను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆది జాంబవ-అరుంధతి సేవాసమితి అధ్యక్ష కమిటీ కన్వీనర్ కోటగిరి పాపయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు అన్నీ ఒక్కచోట చేరి ఐక్యతను ప్రదర్శించనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు బోనాల పండుగను మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు వేర్వేరు గా నిర్వహించుకోవడం జరుగుతుందని, అయితే ఈసారి గోదావరిఖని పట్టణంలోని అన్ని ప్రాంతాలకు చెందిన కుటుంబాలు కలిసి ఒకే వేదికపై అట్టహాసంగా బోనాలు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఏరియా నుంచి మహిళలు బోనాలను తీసుకొని శోభాయాత్రగా గోదావరిఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తా వద్దకు చేరుకుని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుంటారని చెప్పారు. బోనం ఎత్తుకొని వచ్చే తమ ఆడబిడ్డ ను సంప్రదాయబద్ధంగా గౌరవించడం జరుగుతుందని తెలిపారు. మాదిగ జాతి ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో పట్టణంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ బోనాల కార్యక్రమానికి మాదిగ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు వందలాదిగా తరలిరావాలని కోటగిరి పాపయ్య కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో అధ్యక్ష కమిటీ ప్రతినిధులు కె.రాజరత్నం, దానరి ఎల్లయ్య, మంద రవి, కనుకుంట్ల రమేష్, నక్క శ్రీను పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అస్మిత ఖేలో ఇండియా క్రీడా పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట్ విద్యార్థినీలు

**సూర్య,రాయికల్**



కేంద్ర యువజన, క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అస్మిత ఖేలో ఇండియా"జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అండర్ 17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు.అలాగే షాట్ పుట్ విభాగంలో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు.ఇట్టి బహుమతులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత,జిల్లా విద్యాధికారి రాము,జిల్లా క్రీడల అధికారి రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు.కాగా జిల్లా స్థాయిలో రాణించి పాఠశాల, గ్రామ కీర్తిని జిల్లా స్థాయిలో చాటిన విద్యార్థినిలను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజా ప్రతినిధులు,యువజన క్రీడాకారులు అభినందించారు.

## ఎస్ఎస్సీ పరీక్షలకు నిషేధాజ్ఞలు పాటించాలి

**- వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ పరిధిలో నిర్వహించబడనున్న ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలు–2026 నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడుటకు ప్రత్యేక నిషేధాజ్ఞలు అమల్లోకి తీసుకువచ్చినట్లు వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి వీర ప్రసాద్ తెలిపారు. కార్యనిర్వాహక మేజిస్ట్రేట్, తహసీల్దార్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు నిర్వహించబడనున్నాయన్నారు. వేములవాడలోని గవర్నమెంట్ హై స్కూల్, శ్రీ చైతన్య ఈ/ఎం స్కూల్, గౌతమ్ హై స్కూల్, జెడ్‌పీపీ హై స్కూల్ (గర్ల్స్), కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్, హంసిని డిజి హై స్కూల్ పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారన్నారు.పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగేలా ప్రతి పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి పైగా గుమికూడడాన్ని నిషేధించినట్లు పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల సమీపంలో తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ ప్రతినిధులు లేదా ఇతర అనుమతి లేని వ్యక్తులు నిల్చోవడం నిషేధమని తెలిపారు. అలాగే లౌడ్ స్పీకర్లు, శబ్ద పరికరాలు వినియోగం నిషేధం అని పేర్కొన్నారు. పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఫోటోకాపీ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలని సూచించారు.ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## పంట మార్పిడితోనే రైతుకు మేలు

**- మండల వ్యవసాయ అధికారి సురేందర్**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పర్లపల్లి రైతు వేదికలో రైతు లకు సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సురేందర్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో ఆధునిక మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ప్రధానంగా పంట మార్పిడి, నైపుణ్యాభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్, వ్యవసాయ అనుబంధ సేవలను వినియోగించుకోవడంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీకేవీకే శాస్త్రవేత్త హరికృష్ణ మాట్లాడుతూ.. రైతులు సంప్రదాయ వరి సాగుకు బదులుగా అధిక ఆదాయాన్ని ఇచ్చే నూనెగింజలు, పప్పు ధాన్యాల సాగుపై దృష్టి సారించాలని కోరారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపడం వల్ల ఆర్థికంగా బలోపేతం కావచ్చని తెలిపారు.రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, జీవ నియంత్రకాలు మరియు జీవ ఎరువులైన ట్రైకోడెర్మా, రైజోబియం, సుడోమోనాస్, ఫాస్ఫరస్ సాల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి సూక్ష్మ జీవులను వినియోగించాలని శాస్త్రవేత్తలు సూచించారు. వీటి వల్ల భూసారం పెరగడమే కాకుండా పంటల ఉత్పాదకత మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీణవంక పిఏసిఎస్ సభ్యులకు ఎఫ్.పి.ఓ సభ్యత్వం పై కీలక సూచన

**సూర్య, వీణవంక**

వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని సభ్యులం దరికీ సంఘం కార్యదర్శి చందుపట్ల ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. మన సొసైటీలో కేవలం రూ.300 చెల్లించి సాధారణ సభ్యులుగా ఉన్న వారందరూ, వెంటనే ఎఫ్.పి.ఓలో సభ్యత్వం పొందాలని కోరారు. ఎఫ్.పి.ఓలో సభ్యత్వం పొందేందుకు రూ.2,000 చెల్లించాల్సి ఉంటుందని, కేవలం ఎఫ్.పి.ఓ సభ్యత్వం ఉన్న రైతులకు మాత్రమే ఆ సంస్థకు సంబంధించిన డివిడెండ్ (లాభాల వాటా) పొందే అవకాశం ఉంటుందని అన్నారు. రూ.300తో సాధారణ సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ రేపు సాయంత్రం లోపు రూ.2,000 చెల్లించి సభ్యత్వాన్ని ఖరారు చేసుకోవాలని ఆయన సూచించారు.

## విద్యార్థులు క్రమశిక్షణ ఏకాగ్రత్తతో చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

**- మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము**

**సూర్య, గంగాధర**



విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ ఏకాగ్రతతో చదివితే ఉన్నతస్థాయికి ఎదుగుతారని గంగాధర మండల పరిషత్ అభివృద్ధి అధికారి దమ్మని రాము అన్నారు. గంగాధర మండలంలోని బూర్గుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుధవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో, 10 వ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశంలో మాట్లాడారు. సమాజ నిర్మాణంలో విద్యార్థులే కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఏలేటి మల్లికార్జున్‌ఈమాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో ప్రణాళిక తో చదివి ఉత్తమ మార్కులు సాధించి తమ తల్లితండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ విరాళంగా అందజేశారు. పదవ తరగతి లో మొదటి ర్యాంకు వచ్చిన వారికి 5 వేల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమం కొండయ్యపల్లి సర్పంచ్ శ్రీ వినయ్ సాగర్, ఉప సర్పంచ్ తిరుపతి ఏ ఏ పి సి ఛైర్పర్సన్ మాధవి గారు, గ్రామ సెక్రటరీ, వార్డ్ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధించాలని పోస్టు కార్డు ఉద్యమం

**- న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



క్యాన్సర్ వ్యాధి రావడానికి ప్లాస్టిక్ వస్తువులే ప్రధాన కారణం అని డాక్టర్లు హెచ్చరిస్తున్నారని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించి క్యాన్సర్ ను నిర్మూలించాలని జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల లోని కోర్టు ఆవరణలో ప్లాస్టిక్ నిషేధించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి న్యాయవాదులతో పోస్టు కార్డులు రాయించి వాటిని పోస్టు చేయించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మధుసూదన్ మాట్లాడుతూ తాను కొన్ని రోజుల క్రితం వైద్య చికిత్స తీసుకొని క్యాన్సర్ జయించినట్లు పేర్కొన్నారు.తనలా మరొకరు క్యాన్సర్ వ్యాధికి గురి కావద్దన్న ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ నిషేధంపై పోరాడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని పోస్టు కార్డు ఉద్యమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్కూల్ లో స్టూడెంట్స్ కు ప్లేట్లు, గ్లాసులు కూడా బహుకరించినట్లు తెలిపారు. కొన్ని రోజులుగా నేరుగా సీఎం రేవంత్ రెడ్డికి ప్లాస్టిక్ సమస్య చేరేలా కోర్టుల్లో న్యాయవాదులు, వాకర్స్, స్టూడెంట్స్, టీచర్లు, డాక్టర్లు, విద్యావంతులు, మేధావులతో పోస్టు కార్డులను రాయించి పోస్టు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్స్ కు బదులు స్టీల్ గ్లాసులు, ప్లేట్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఏజీపీ గోనె రాజేశ్ ఖన్నా ,సీనియర్ అడ్వకేట్లు తన్నీరు శ్రీనివాస్ రావు, మల్లికార్జున్, లక్ష్మీనారాయణ,ఆడెపు వినోద్, భీమనాతి రఘు, సుతారి శ్రీనివాస్, చిలువేరి రాజశేఖర్, చింత సూర్యనారాయణ, అంబల్ల నాగ నిర్మల,తీగుల శ్రావణి,సమ్రీన్ సుల్తానా, అల్లె రాము, లవుద్యా రాకేష్, బద్రి సృజన్, కుంచం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఐ.ఏ. నోటీసులతో మాజీలలో కలకలం

**సూర్య, హుజురాబాద్**

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తమ కార్యాలయానికి రావాలని కోరుతూ మాజీ నక్సలైట్లకు ఇచ్చిన నోటీసులతో హుజురాబాద్ డివిజన్ లోని మాజీ నక్సలైట్లలో కలకలం మొదలైంది. మావోయిస్టు అగ్రనేత వికల్ప్ అలియాస్ కట్ట రామచంద్రారెడ్డి చత్తీస్ ఘుడ్‌లోని అబూజ్ మడ్ అడవుల్లో పోలీసులకు, నక్సలైట్లకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కోహెడ మండలం తీగల గుంటపల్లి గ్రామంలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో గాదె ఇన్నయ్యతో పాటు అనేక మంది మాజీ నక్సలైట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాదె ఇన్నయ్య కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆ రోజుల్లో సంచలనం కలిగింది. దీన్ని ఎన్.ఐ.ఏ. తీవ్రంగా పరిగణించి గాదే ఇన్నయ్యపై దేశద్రోహ కేసు నమోదు చేసి ఆయనను జైలుకు



పంపించింది. అనంతరం వికల్పు అంత్యక్రియలో పాల్గొన్న మాజీ లకు ఎన్.ఐ.ఏ. డిప్యూటి సూపరిండెంట్ కాకి రాహుల్ తేజ నోటీసులు జారీ చేశారు. ఈనెల 25వ తేది హైదరాబాద్ లోని ఎన్.ఐ.ఏ. కార్యాలయంలో హాజరుకావాలని, హాజరు కాలేని పక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈనెల 15న హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. హుజురాబాద్ ప్రాంతానికి చెందిన మాజీ నక్సలైట్ ఒగ్గే చంద్రమౌళికి నోటీసులు జారీ చేసింది. దీనితో పాటు ఈ ప్రాంతంలోని పలువురు మాజీ నక్సలైట్లకు నోటీసులు రావడంతో ఈ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. కేంద్ర ప్రభుత్వం మార్చి 31 లోగా మావోయిస్టులను అంతం చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్న తరుణంలో నోటీసులు మాజీ లకు రావడం మరింత చర్చకు దారి తీసింది. వీరిని సాక్షులుగా పిలిచారా...? లేక నిందితులుగా పిలిచారా..? అనేది తెలియాల్సి ఉంది.

## టెక్నాలజీపై పట్టు సాధించాలి

**- వాగేశ్వరి కళాశాల సెక్రటరీ డా. జి. శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, తిమ్మాపూర్**




తిమ్మాపూర్ మండలంలోని స్థానిక వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో గురువారం "అమెజాన్ వెబ్ సర్వీసెస్ డిప్లాయ్‌మెంట్" అంశంపై వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు.మానక్ ఇన్ఫోటెక్ కంపెనీ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో సిఎస్ఇ ఏఐ,ఎంఎల్ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశమని కళాశాల జనరల్ సెక్రటరీ డా. జి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కంపెనీ ట్రైనర్ విశాల్ కుమార్ విద్యార్థులకు అమెజాన్ వెబ్ సర్వీసెస్ డిప్లాయ్‌మెంట్ సేవల ప్రాముఖ్యతను వివరించారు. క్లౌడ్ ప్లాట్‌ఫామ్‌లో అప్లికేషన్లను ఎలా ఇంప్లిమెంట్ చేయాలో లైవ్ డెమో ద్వారా ప్రాయోగికంగా చూపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ డా.డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి. వినోద్, సి. హెచ్. ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.సిహెచ్. శ్రీనివాస్, సిఎస్ఇ ఏఐ,ఎంఎల్ విభాగాధిపతి డా.ఇ.శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

**సూర్య, వీణవంక**



ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గ్రామాల్లో ఏళ్లుగా సొంతింటిని కట్టుకోవాలి అనే కోరిక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరిందని గృహప్రవేశ సమయంలో లబ్ధిదారులు కన్నీటి పర్యంతమయ్యాడు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆశీర్వాదంతో రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉగ్గి అనూష-అశోక్ గురువారం నూతన గృహప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాకలను నెరవేర్చిన సిఎం రేవంత్ రెడ్డికి,మంత్రివర్గం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## యోగాతో అనేక రుగ్మతలు దూరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



నేటి యాంత్రిక యుగంలో పిల్లలు, పెద్దలు అనేక రుగ్మతలతో బాధపడతారని, యోగాతో వాటిని దూరం చేసుకోవచ్చని యోగా గురువు మొగిలయ్య అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు యోగా శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిబిరంలో ఆయన వాలంటీర్లకు, విద్యార్థులకు యోగా యొక్క గొప్పతనం, యోగ వల్ల మనకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం పిల్లలచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిషన్ సంగీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ జానపాటి సరళ, ఝాన్సీ రాణి, ప్రాథమిక హైస్కూల్ ఇంచార్జి, హెడ్ మాస్టర్ సురేందర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రజిని, పరాంకుశం సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ బిజీతో గ్యాస్ బుకింగ్‌కు ఇబ్బందులు

**సూర్య, హుజురాబాద్**




ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య జరిగే యుద్ధం నేపథ్యంలో గ్యాస్ బుకింగ్ చేసుకునే గ్యాస్ వినియోగదారులకు సర్వర్ డౌన్ ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచడం, యుద్ధం జరుగుతుండడంతో గ్యాస్ దొరికే అవకాశం తక్కువ ఉంటుందని ప్రచారం జరగడంతో ప్రతి ఒక్కరు గ్యాస్ బుకింగ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇండియన్ గ్యాస్ ఆన్ లైన్ బుకింగ్ కోసం గతంలో 7718955555 ఉండేది. ఆ నెంబరుతో గ్యాస్ వినియోగదారులు ఆన్ లైన్ బుకింగ్ చేసుకోవడానికి ఎంత ప్రయత్నించినా సర్వర్ బిజీ ఉండడంతో కాల్ కట్ అవుతుంది. సర్వర్ బిజీగా ఉండడంతో మరొక నెంబర్ 8454955555 కూడా గ్యాస్ కంపెనీ వారు వినియోగదారులకు ఇచ్చారు. ఈ రెండు నెంబర్లు సైతం గ్యాస్ బుక్ చేసుకోవడానికి గ్యాస్ వినియోగదారులు తమ సెల్ ఫోన్ ద్వారా ఎంత ప్రయత్నించినప్పటికి బుక్ కావడం లేదు. తమ సెల్ ఫోన్ ద్వారా గ్యాస్ బుక్ కాకపోతుండడంతో వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చి ఉద్యోగులను ఎందుకు కావడం లేదని అడుగుతున్నారు. సర్వర్ బిజీ ఉండడంతో గ్యాస్ బుకింగ్ ఆన్ లైన్ లో కావడం లేదని వారు సమాధానం చెబుతున్నారు. యుద్ధం కారణంగా మరింత గ్యాస్ లభ్యం కావడం మరింత కష్టం అవుతుందన్న విషయం స్పష్టం అవుతుండడంతో గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

## ఇంగ్లీష్ భాష కాదు... జీవనశైలి...

**- ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్**

**సూర్య, రామడుగు**



ఇంగ్లీష్ భాష మాత్రమే కాదు..అదొక జీవనశైలి అని ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన ఇంగ్లీష్ క్లబ్ క్లోజింగ్ సెరమనీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంగ్లీష్ భాష ఆధునిక కాలంలో మనుగడ సాగించడానికి అవసమైన నైపుణ్యం అని, గ్లోబల్ కమ్యూనికేషన్, వ్యాపారం, సాంకేతికత, విద్యా రంగాలలో ప్రపంచవ్యాప్తంగా కనెక్ట్ అవ్వడానికి ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఇంగ్లీష్ క్లబ్ విద్యార్థులు పరేడ్ నిర్వహించగా అతిథులు గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత ఇంగ్లీష్ క్లబ్ మ్యాగజైన్ను ఆవిష్కరించారు. ఇటీవల నిర్వహించిన ఇంగ్లీష్ గ్రామర్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, విశ్వమ్ ఎడ్యుటెక్ రీజినల్ హెడ్ బి.వినాయక్, టీచర్స్ పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారుగా సూర్య కిరణ్

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన కొలుగూరి సూర్యకిరణ్‌ని నియమించినట్లు వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సూర్య కిరణ్ మాట్లాడుతూ... వార్డు సభ్యులకు సరైన గౌరవం, గుర్తింపు లేవని, వార్డు సభ్యుల భద్రతా, సంక్షే మానికి అలుపెరుగని పోరాటాలు చేస్తామని అన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్

**సూర్య, కరీంనగర్**



పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ (PBL) ఎగ్జిబిషన్లో విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో పారమిత విద్యాసంస్థల వివిధ శాఖల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు, 80 గ్రూపులు పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను తాహెర్ హుస్సేన్, టి. మహేష్, కె.సుధాకర్, ఎ.సోమనర్సయ్య, బి.అశోక్, బి.రాజు (ఎస్.ఆర్.ఆర్. కళాశాల అధ్యాపకులు) మూల్యాంకనం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించి సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, పీబీఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈ-స్టోర్ విధానంతో పనులు వేగవంతం

**- ఎస్.ఈ గంగాధర్**

**సూర్య, కరీంనగర్ టౌన్**



విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన ఈ-స్టోర్ విధానం ద్వారా పనులు వేగంగా, పారదర్శకంగా సాగుతున్నాయని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ తెలిపారు. ఈ విధానంలో అవసరమైన విద్యుత్ సామగ్రిని అధికారులు ముందుగానే ఆన్‌లైన్‌లో బుక్ చేసి స్టోర్ నుంచి తీసుకునే సౌకర్యం కల్పించామని చెప్పారు.ఇంతకుముందు మెటీరియల్ పొందడానికి పలు పేపర్ ప్రక్రియలు అవసరమయ్యేవని, ఇప్పుడు పేపర్‌లెస్ విధానంలో ఆన్‌లైన్ ద్వారా సులభంగా మెటీరియల్ పొందవచ్చని వివరించారు. దీంతో ఏఈలు, ఏఈఈలు, లైన్‌మెన్లు తదితర సిబ్బంది పనులను త్వరగా ప్రారంభించగలుగుతున్నారని తెలిపారు.ప్రత్యేకంగా రైతులకు విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ మార్పులు, లైన్ మరమ్మత్తులు వంటి పనులు త్వరగా పూర్తయ్యేందుకు ఈ విధానం దోహదపడుతుందని చెప్పారు. ఆన్‌లైన్‌లో మెటీరియల్ వివరాలు నమోదు కావడంతో పారదర్శకత పెరగడంతో పాటు నిల్వల నిర్వహణ కూడా సులభమైందని ఎస్.ఈ పేర్కొన్నారు.

## చూస్తే రైలు.... తీరా చూస్తే లారీలు...!

**- హిమ్మత్ నగర్‌లో వింత దృశ్యం**

**సూర్య, వీణవంక**



మొదటి చూపులో చూస్తే అది పొలాల పక్క నుంచి వెళ్తున్న ఏదో గూడ్స్ రైలులా కనిపిస్తోంది కదూ....? కానీ అది రైలు కాదు.... వరుసగా ఆగి ఉన్న ఇసుక లారీలు.... హిమ్మత్ నగర్ పరిసరాల్లోని వ్యవసాయ క్షేత్రాల వెంట ఇసుక లారీలు ఒకదాని వెనుక ఒకటి కిలోమీటర్ల మేర బారులు తీరడంతో ఈ వింత దృశ్యం ఆవిష్కృతమైంది. పచ్చని పొలాల మధ్య ఈ లారీల వరుస అచ్చం పట్టాలపై వెళ్తున్న రైలును తలపిస్తోంది. ఈ ఫోటోను అటువైపుగా వెళుతున్న "సూర్య రిపోర్టర్" తీసిన దృశ్యమిది...ఈ ఫోటో చూసిన వారంతా "అరే... ఇది రైలు కాదా...?" అని ఆశ్చర్యపోతున్నారు.

## రాజ్యసభ సభ్యుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



నూతనంగా రాజ్యసభకు ఎంపికైన ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని గురువారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ నాయకులు దొంత రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్, బండ నవీన్, గంట కిరణ్ రెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

# నేరాల నివారణతో పాటు త్వరితగతిన ఛేదించాలి.

**- "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" విజయవంతం చేయాలి.**

**- ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలి. - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

**సూర్య జగిత్యాల**

సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు. సివిల్, భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు పై పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై నమోదైన పెండింగ్ కేసులను



వేగంగా పరిష్కరించి బాధితులకు డబ్బులు తిరిగి అందేలా బ్యాంకు ఖాతాలను డీ-ఫ్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్చి 28న నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా పరిష్కరించగల కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే జిల్లాల , రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న లి"ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లి లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను చేపట్టిందని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇటీవల జరిగిన మహాశివరాత్రి, ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెద్దపూర్ జాతర వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ ప్రశంసించారు. అదే స్ఫూర్తితో రానున్న రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలి..

**- అభివృద్ధిలో సర్పంచుల పాత్రే కీలకం.. - ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికపై అవగాహన పెంచుకోవాలి.**

**- 99 రోజుల కార్యాచరణలో భాగస్వాములవ్వాలి.. - కలెక్టర్ చిత్రా మిశ్రా**

**సూర్య తిమ్మాపూర్**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని.. విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని సర్పంచులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు హాజరై.. 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ప్రసంగించారు.. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయ- వ్యయాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై సర్పంచులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేలా నాణ్యమైన విద్య వైద్యం అందించడంతోపాటు పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పన్నుల వసూలుతో పాటు సొంతంగా ఆదాయం పెంచుకోవాలని సర్పంచులకు సూచించారు. ఆదాయం పెంపుపై దృష్టి పెట్టి గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సమావేశాలు గ్రామసభలు నిర్వహిస్తూ.. నిత్యం వార్డులను పర్యవేక్షిస్తూ సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని సూచించారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచులు వార్డు సభ్యుల సహకారంతోనే పేదలకు సక్రమంగా అందుతాయని పేర్కొన్నారు. గ్రామానికి సర్పంచి సుప్రీమ్ అని ఉద్ఘాటించారు అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పుట్టిన ప్రాంతానికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమని ఆ విధంగా భావిస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసి పది తరాలకు గుర్తుండిపోయేలా సర్పంచులు పనిచేయాలన్నారు. గ్రామ సర్పంచులు అన్నీ తామై వ్యవహరిస్తూ ప్రజలకు భరోసా నింపాలన్నారు.





**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..**

ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. భారతావానికి పల్లెలే పట్టుకొమ్మలు అన్న గాంధీజీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని 99 రోజుల కార్యాచరణలో భాగస్వాములు కావాలన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఇది సదా అవకాశమని.. నూతన సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందినవారు , ఉన్నత స్థానాల్లో నిలిచిన వారి సహకారం తీసుకొని గ్రామపంచాయతీలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అందరి సహకారంతో గ్రామాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, డిపిఓ జగదీశ్వర్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఆర్డిఓ శ్రీధర్, డీఏవో భాగ్యలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పిల్లల భద్రతపై అప్రమత్తత అవసరం

**- డ్రగ్స్ యువత భవిష్యత్తుకు ముప్పు**

**- పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**

**సూర్య-అంతర్గాం:**

పిల్లల భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నదని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఇక్కడి అంతర్గాం మండల కేంద్రంలో "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం భాగంగా పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు, 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికే ప్రమాదకరమని అన్నారు. యువత చెడు స్నేహాలు, ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయం, వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మదత రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట స్వామి, రామగుండం ఎంవీఐ సంతోష్ రెడ్డి తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువత, విద్యార్థులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి దర్శనం టికెట్ పేరిట విశ్రాంత ఉద్యోగిని మోసం చేసిన పూజారి

**- తిరుపతి టిక్కెట్లు బుక్ చేస్తానని ఘరనా మోసం**

**- విడుతల వారీగా 18.46 లక్షలు బదిలీ చేసుకున్న పూజారి**

**సూర్య గంగాధర**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఓద్వారం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారి వెంకట్రావు పల్లి గ్రామ విశ్రాంత ఉద్యోగి బ్యాంకు ఖాతా నుండి డబ్బులు ఆన్లైన్ డ్రా చేసిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన ఓ విశ్రాంత ఉద్యోగి ప్రతిరోజూ ఒద్యారం గ్రామ వెంకటేశ్వర దేవాలయం దర్శనం కోసం వస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రతి రోజు దర్శనానికి వెళ్తున్న విశ్రాంత ఉద్యోగితో పరిచయం ఏర్పరచుకున్న సాయి తరుణ్ అనే ఆలయ పూజారి తిరుపతి దర్శనం, ట్రైన్ టిక్కెట్లు బుక్ చేస్తానని బాధితుడి ఫోన్ తీసుకుని, పాస్వర్డ్ తెలుసుకుని, మేసేజీలు రాకుండా చేసి దర్శనం టికెట్ల పేరుతో ప్రతిరోజూ ఫోన్ తీసుకుని, బాధితుడి ఖాతా నుండి 30 విడతల్లో రూ.18.46 లక్షల రూపాయలను అకౌంట్ లో నుండి ట్రాన్స్ఫర్ చేసినట్లు తెలిపారు. ఇలా దామెర హరీష్ అనే వ్యక్తికి ట్రాన్స్ఫర్ చేసినట్లు పేర్కొన్నారు. చివరగా విశ్రాంత ఉద్యోగి ఖాతాలో డబ్బులు లేవని తెలుపగా బాధితుడు బ్యాంకు కు వెళ్లి చూడగా అకౌంట్లో డబ్బులు లేవని అధికారులు చెప్పడంతో స్టేట్మెంట్ తీసి చూడగా, రోజు ఉదయం 9 గంటల లోపు నగదు బదిలీ అయినట్లు గుర్తించినట్లు తెలిపారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించగా హరీష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, పరారీలో ఉన్న పూజారిని కూడా అదుపులో తీసున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# కనగర్తిలో ఇంటి తాళం పగులగొట్టి చోరీ

**సూర్య కోనరావుపేట**

కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఇంటి తాళం పగులగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన జాప కొమరవ్వ ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి సుమారు తులం నర బంగారం, రూ.50 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు సమాచారం.ఇంటి యజమానులు బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న బాధితులు పోలీసులకు సమాచారం అందించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# యూజీడీ పనుల్లో అవినీతి ఆరోపణలు

**- విచారణ కోరిన సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య - రూ.13.70 కోట్ల ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్ వినియోగంపై సందేహాలు**

**- బిల్లుల చెల్లింపు నిలిపివేయాలని డిమాండ్**

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్ కింద రూ.13 కోట్ల 70 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ కు వినతిపత్రం అందజేశారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత బిల్లులు చెల్లించకుండా నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మార్కపురి సూర్య మాట్లాడుతూ ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్‌కు సంబంధించిన రూ.13.70 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఏడు ప్యాకేజీలుగా టెండర్లకు పిలిచారని తెలిపారు. అయితే కార్పొరేషన్ పరిధిలోని కొంతమంది కాంట్రాక్టర్లు



సిండికేట్‌గా మారి 0.5 నుంచి 1.5 శాతం లెస్ పర్సెంటేజ్‌తో పనులు దక్కించుకోవడం వెనుక అధికారులు-కాంట్రాక్టర్లు కుమ్మక్కై భారీ అవినీతి కి పాల్పడ్డారని ఆరోపించారు. వర్క్ ఆర్డర్ ప్రకారం ఆర్సీసీ పైపులు ఉపయోగించి నాణ్యతతో యూజీడీ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, కొన్ని చోట్ల నాసిరకం పనులు జరిగాయని, ఆర్సీసీ పైపులకు బదులుగా మట్టి పైపులు ఉపయోగించి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీ నిర్మాణం చేశారని ఆరోపించారు. సి.డి.ఎం.ఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్‌ను కార్మికుల జీతభత్యాలు లేదా మున్సిపల్ అత్యవసర అవసరాల కోసం వినియోగించాల్సి ఉండగా, ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై యూజీడీ పనులకు కేటాయించారని అన్నారు. దీంతో కార్పొరేషన్‌కు, ప్రభుత్వానికి ఆదాయ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూజీడీ పనులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి క్వాలిటీ కంట్రోల్ విభాగంతో నాణ్యతను పరీక్షించాలని, ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న అధికారులపై, కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత బిల్లులను చెల్లించవద్దని ఆయన కోరారు.

## ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు తూటి లచ్చయ్య గుండెపోటుతో అకాల మరణం చెందగా ఉద్యమకారులు లచ్చయ్య అంతక్రియల్లో పాల్గొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా మరో తెలంగాణ ఉద్యమకారుడు మల్యాల రాజయ్య ఏడు రోజుల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందగా, రాజయ్యకు నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బింగి రాజు, మండల అధ్యక్షుడు మద్దెల సంజీవ్, మాజీ ఎంపీటీసీ మల్యాల పెద్ద రాజయ్య, మండల అధ్యక్షుడు మల్యాల శంకర్, ఉపాధ్యక్షులు దుబ్బసి శ్రీనివాస్, కలెవేన బాలమల్లు, గోపగాని తిరుపతి, ముదురుకోళ్ల నరేష్, మాశెట్టి రామస్వామి, శ్రీమల్ల తిరుమలరావు, నీరటి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఎంపిడిఓ బధ్రి శైలజరాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపిడిఓ బధ్రి శైలజరాణి అన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగిరి ఎంపిడిఓ బధ్రి శైలజరాణి హాజరై మాట్లాడారు.గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే దుకాణదారులు, మాంసం, చేపలు అమ్మే వ్యాపారులు, ఫంక్షన్ హాల్ యజమానులు చెత్త రోడ్లపై వేయరాదని, గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడటానికి ప్రధాన కారణం రోడ్లపై చెత్త వేయడమేనని అన్నారు. ఈ విధంగా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల ప్రజలు వివిధ రకాల రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి షాప్ యజమాని, హోటల్ యజమాని తమ వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను చెత్త బుట్టల్లో సేకరించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు అందజేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ నిబంధనలు పాటించని యజమానులపై జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పన్నూరు గ్రామ పంచాయతీ పీఎంఎస్‌వి నిధి కింద ఎంపిక కావడం తో చిరు వ్యాపారులకు ఈ పథకం క్రింద బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయబడతాయని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామంలోని చిన్న వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పన్నూరు సర్పంచ్ చిందం మహేష్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ టెండర్‌లో కొత్త నిబంధనను తొలగించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ భూపాలపల్లిలో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికుల టెండర్ లో ఏర్పాటు చేసిన కొత్త నిబంధనను తొలగించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో సెక్యూరిటీ జీఎం కిరణ్ కుమార్ కు యూనియన్ నాయకులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు వినతిపత్రం అన్నారు. ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ ప్రధానంగా సింగరేణిలో కాంట్రాక్టు సెక్యూరిటీ టెండర్స్ కొత్తగా వచ్చిన ప్పుడు ఆ టెండర్ లో భూములు కోల్పోయిన కుటుంబాల సంబంధించిన పిల్లలకు రిటైర్మెంట్ అయిన, పర్మినెంట్ కార్మికుల పిల్లలకు, ప్రభావిత గ్రామాల యువతకు ఉపాధిని కల్పించేందుకు గాను ముందుగా యాజ మాన్యం పత్రిక ప్రకటన చేయడం జరుగుతుందని, దరఖాస్తులు పెట్టాక వాటిని పరిశీలించి రన్నింగ్, హైట్, వెయిట్ ,మెడికల్, చదువు తదితర అంశాలను పూర్తిగా ఏర్పాటు చేసి రిక్రూట్మెంట్ కొత్త టెండర్లు నిర్వహి స్తారు. కానీ భూపాలపల్లి డివిజన్ లో గత 18 సంవత్సరాలుగా పనులు చేస్తున్న వంటి టెండర్లు పిలిచాక పాత కార్మికులకు ఈ కొత్త నిబంధనను తీసుకువచ్చి ప్రస్తుతం పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్ లను ఇంటికి పంపించే విధంగా యాజమాన్యం పత్రిక ముఖంగా సంబంధిత కాంట్రాక్టు ప్రకటన కూడా ఇప్పించడం సరైందని కాదన్నారు. ఈ విషయాన్ని మానుకోకపోతే ఈ యొక్క పాత కార్మికుల కుటుంబాలతో భూపాలపల్లి జిఎం ఆఫీస్, అదే విధంగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, కాంట్రాక్టు కార్మికులు మేకల సతీష్, జిట్టబోయిన శంకర్, ములుగురి రాజు, భోగి రాజేందర్, మారం రామ్ రెడ్డి, జె. కుమారస్వామి, జోరు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో శుభ్రత కార్యక్రమం

**సూర్య, రాయికల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా 4 వ వార్డులో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.అనంతరం శుభ్రత కార్యక్రమం ను మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్ పర్సన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ వర్కర్లతో పాటుగా,మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది,ప్రజా ప్రతినిధులు కలిసి బస్టాండ్ నుండి మార్కెట్ వరకు చీపుర్లతో రోడ్డును శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిశుభ్రత మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనదని,మన ఇల్లు, వీధులు,పాఠశాలలు,కార్యాలయాలు శుభ్రంగా ఉంటే వ్యాధులు దూరంగా ఉంటాయి అని అన్నారు. కౌన్సిలర్స్ కి జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమమునకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కునారపు మానస భూమేష్,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

**సూర్య, గొల్లపల్లి**

జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం శ్రీరాములు పల్లె గ్రామంలో రెవెల్ల హన్మండ్ల గౌడ్ చెట్టు పై నుండి పడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గురువారం పరామర్శి ంచారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ. గీత వృత్తి అత్యంత ప్రమాదకరమైన వృత్తి అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులు మరణించిన వారికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందజేయా లని అన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గీత కార్మికుల హక్కుల కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాంద్ర సురేందర్, నేరెళ్ల రాజిరెడ్డి, రమేష్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, రఘుపతి గౌడ్, మకిలి లింగయ్య, రాచకొండ బుచ్చయ్య, కుంట రాజిరెడ్డి, బాలె తిరుపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మత్తు పై దృష్టి సారించిన ఆర్జీ-3 జీఎం

**- భారీ వాహనాలతో చెడిపోయిన రోడ్లు**

**- సూర్య ఎఫెక్ట్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని పన్నూర్ క్రాస్ రోడ్డు నుండి ఓసీపీ-1 చెక్ పోస్ట్ వరకు తారు రోడ్డు పూర్తిగా చెడిపోయింది. ఈ మధ్య కాలంలో నేషనల్ హైవే రోడ్డుకు మెగా కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ భారీ వాహనాలతో మట్టి(ఓబీ) ని తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి-18వ తేదీన సింగరేణి తారు రోడ్డు ను... కంకర రోడ్డు గా మారుస్తున్న మెగా కంపెనీ-భారీ వాహనాలపై నియంత్రణ కరువు అనే కథనం సూర్య దినపత్రిక లో ప్రచురితమైంది. ప్రతి రోజు సింగరేణి ఉద్యోగులు విధులకు వెళ్తున్న క్రమంలో ప్రమాదాలు జరుగుతాయని ఫిర్యాదులు రావడంతో ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ స్పందించారు. దీంతో రోడ్డు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించాలని నిర్ణయించగా జీఎం సుంకర మధుసూదన్ ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేస్తున్నారు. భారీగా గుంతలు పడ్డ చోట సిమెంట్ రోడ్డు వేస్తున్నారు. దీనికి గాను సుమారు రూ.8 లక్షలతో టెండర్లు పిలిచినట్లు తెలిసింది.

సూర్య ఎఫెక్ట్



## వడదెబ్బ గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి

**- సర్పంచ్ కాశన వేని కుమార్**

**సూర్య పెగడపల్లి**



వేసవికాలం దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా ఉపాధిహామీ కూలీలు పలు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ కాశనవేనికుమార్ అన్నారు. మండలంలోని రాంబద్రునిపల్లి గ్రామములో గురువారం ఉపాధి హామి కూలీల కోసం చలివేంద్రం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో భాగంగా పనిచేస్తున్న కూలీలందరూ వడదెబ్బ గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనిచేసే సమయంలో ఎక్కువ మోతాదులో నీళ్లు తీసుకోవాలని, కాటన్ దుస్తులు ధరించాలన్నారు. చలివేంద్రం ఉపాధి హామి కూలీల కోరకై వేసవి కాలం ముగిసే వరకు కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎద్దు క్రిష్ణ, కార్యదర్శి హేమంత్, ఫీల్డ్ అసిస్టెంట్ అనూష ఉపాధి హామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన రైస్ మిల్లర్‌పై కేసు నమోదు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

ప్రభుత్వం నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి, కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన రైస్ మిల్లర్‌పై పెద్దపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన కొమురవెల్లి రాజేందర్ శ్రీ విజయశ్రీ పేరుతో రైస్ మిల్లు నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ సీజన్.కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ రైస్ కింద ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించేందుకు టి.జి.ఎస్.సి.ఎస్.సి.ఎల్. వారితో రాజేందర్ ఒప్పందం చేసుకున్నారు.ఈ క్రమంలో సోమవారం సివిల్ సప్లై డిపార్ట్మెంట్ కి



చెందిన నాయబ్ తహసీల్దార్ జి. రవీందర్, ఎం. మహేష్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ బి. లక్ష్మీనారాయణ తదితర అధికారులు సదరు రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వల్లో 17,406.86 క్వింటాళ్ల ధాన్యం తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఆ ధాన్యం విలువ సుమారుగా 4,49,45,043 రూపాయలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యం రూపంలో తిరిగి అప్పగించాల్సి ఉండగా ఆ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి, వచ్చిన సొమ్మును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు విచారణలో తేలింది.ప్రభుత్వాన్ని మోసం చేసి ఆర్థిక లబ్ధి పొందిన మిల్లర్ కొమురవెల్లి రాజేందర్‌పై సివిల్ సప్లైస్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

సూర్య-గోదావరిఖని:



త్వరలో ప్రారంభమవుతున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో రామగుండం సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ కార్యక్రమంఆర్యవైశ్య సంఘం సలహాదారుడు వొల్లాల సురేష్ సహకారంతో రామగుండం గురుకుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి సతీష్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రామగుండం ఎస్ఐ సంధ్య హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైందని, ఇప్పుడే కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. పదవ తరగతి పరీక్షలను లక్ష్యంగా పెట్టుకుని శ్రద్ధగా చదివి మంచి జీపీఏ సాధించాలని సూచించారు. చదువుకున్న వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్‌వీపీ రజిత, జేవీపీ రజిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉషారాణి మురళి, ప్రధాన కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ మాధవి, కోశాధికారి బాదె అంజలి, కార్యదర్శులు సంధ్యారాణి, రజిత, పేరెంట్స్ కమిటీ నాయకులు నవీన, శైలజ, కళ్యాణి, జ్యోతి, జిల్లా నాయకులు సంపత్, సతీష్, ఉపాధ్యాయులు తేజశ్విని, నర్మద, రజిత, సునీత, సమత, మానస, శ్రీదేవి, శ్రీలత తదితరులతోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బోర్ వెల్స్ మరమ్మత్తులకు రూ.3.30 లక్షల నిధులు కేటాయింపు

- జీఎం కు కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టీయూసీ, ఏఐటియుసి నాయకులు

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీకాలనీ క్వార్టర్ లలో బోర్ వెల్స్ మరమ్మత్తులకు రూ.3.30 లక్షల నిధులు కేటాయించారు. వేసవి కాలం కావడంతో బోర్ వెల్స్ మరమ్మత్తులు చేయించాలని ఆర్జీ-3 గుర్తింపు సంఘం ఏఐటియుసి కార్యదర్శి ఎం.ఆర్.సి.రెడ్డి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. దీనికి స్పందించిన ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ఈ నిధులను మంజూరు చేయించారు. సెంటినరీ కాలనీ లో సుమారు 99 బోర్ వెల్స్ ఉన్నాయి. ఈ నిధులతో బోర్ వెల్స్ ను మరమ్మత్తులు చేయించుతామని సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ తెలిపారు. నిధులు మంజూరు చేయించినందుకు జీఎం సుంకర మధుసూదన్ కు ఏఐటియుసి కార్యదర్శి ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ సత్యనారాయణ, సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్, బత్తుల రమేష్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐదు గ్రామాల్లో నల్లాల దొంగతనం.. నిందితుడు అరెస్ట్

సూర్య, కోనరావుపేట

కోనరావుపేట మండలంలోని మర్రిపేట, ధర్మారం, కొలనూర్, సుద్దాల, నాగారం గ్రామాల్లో 50 వీధి నల్లాలు దొంగలించిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. సిరిసిల్ల అంబికానగర్‌కు చెందిన గుర్రం వినయ్‌ను కోనరావుపేట శివారులో పట్టుకుని, దొంగతనాలకు ఉపయోగించిన టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనం (టీజీ23+2066)ను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించగా, ఈ కేసులో మరో నిందితుడు గంట మల్లేశం పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.



## ఐఏఎస్ కు ఎంపికైన సృజన తల్లిదండ్రులకు ఘన సన్మానం

సూర్య, సెంటినరీ కాలనీ

భారత అత్యున్నత సివిల్ సర్వీస్ లో ఒకటైన దేశంలో 55 ర్యాంకు సాధించి ఐఏఎస్ ఎంపికైన రామగిరి మండలం, పన్నూరు గ్రామానికి చెందిన గూడెల్లి సృజన తల్లిదండ్రులు గూడెల్లి రాజేశం -రాణి లను పన్నూరు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భూలక్ష్మి వద్ద రాజేశం రాణి దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ దేశంలోనే ఐఏఎస్ 55 ర్యాంక్ సాధించడం గర్వకారణం అని ముఖ్యంగా పన్నూరు గ్రామానికి చెందిన సృజన కావడం అదృష్టమని, ముఖ్యంగా మా గ్రామానికె కాకుండా జిల్లాకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చిందని ఆమెను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. పట్టుదలతో సాధిస్తే కానిది ఏదీ లేదని ఒక మహిళ అని చూడకుండా కష్టపడి చదివి సివిల్స్ లో మంచి ర్యాంకు తో ఐఏఎస్ సాధించి నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదర బోయిన కుమార్ యాదవ్, విజ్జగిరి భూమయ్య, సల్పల సదానందం, చేలకల జవహర్, చింతం సమ్మయ్య, అల్లం తిరుపతి,నాగుల శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, తొట్ల శ్రీనివాస్,అమ్ముల కృష్ణకుమార్, పిట్టల రాజమౌళి, కుంట సమ్మయ్య, ఇజ్జగిరి సారయ్య,చింతం సతీష్, దాసరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొండ దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలు

సూర్య, వేములవాడ

ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలు మున్సిపల్ సత్ర భవనంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొండ దేవయ్య పటేల్ 20 సంవత్సరాలుగా మున్నూరు కాపు వర్గం ఐక్యత, బీసీ సమాజ సంక్షేమం కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. బీసీలకు న్యాయం జరగాలని, యువతా శక్తిని ముందుకు తేల్చాలని వ్యక్తపరిచారు. కొండ దేవయ్య ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తూ, వేలాది క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారని, ఈ వేడుక కేవలం సంబరాలే కాకుండా, బీసీ వర్గాల అభివృద్ధికి, యువత ఉత్సాహానికి అవగాహన కల్పించే దిశలో ఒక ప్రాముఖ్య సంఘటనగా నిలిచింది. జన్మదినం సందర్భంగా ప్రజలకు సౌకర్యార్థం అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించడం విశేషం. ఈ వేడుకల్లో వేడుకలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు అబ్దుల్ మన్నాన్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె స్రవంతి, బీసీ నేతలు కూరగాయల కొమురయ్య, కూరగాయల మల్లేశం, నామాల పోశెట్టి, కొండ కనుకయ్య, మారం కుమార్, గోపు బాలరాజు, మెంగేన మనోహర్, కొరేవు నరేష్, అయిలవేని రాజేందర్, ఇల్లందుల వెంకటేష్, చింతల కోటి రామ స్వామి గౌడ్, ముద్రకోల లింబద్రి, చేను హేలపతి, అన్నారం ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీని ప్రారంభించిన సర్పంచ్.

- ప్రతి ఆడబిడ్డ వివాహానికి రూ.5116అందిస్తానని సర్పంచ్ హామీ.
- ఆడబిడ్డకు సర్పంచ్ కానుక ఇవ్వటం పట్ల ప్రజల హర్షం.

సూర్య, చిగురుమామిడి



చిగురుమామిడి పీచుపల్లె సర్పంచ్ ఎన్నికలకు ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ అయిన ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ కానుక అనే పథకాన్ని ప్రారంభిస్తూ నూతన వధూవరులకు 5116రూపాయల నగదును పీచుపల్లె సర్పంచ్ పీచు సత్యనారాయణరెడ్డి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పీచు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల ముందు గ్రామ ప్రజలకు పలు హామీలు ఇవ్వగా తనపై నమ్మకంతో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు.గ్రామంలోని ఆడబిడ్డ వివాహానికి 5116రూపాయలు అందజేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి లావణ్యరాజు కూతురు అంజలి అనిల్ వివాహానికి నగదును వివాహంలో అందజేసినట్లు చెప్పారు. సర్పంచ్ ఇచ్చిన హామీని అమలు చేస్తూ నగదును అందజేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దెంచనోజు సదానంద చారి,వార్డు సభ్యులు యాల్ల జనార్దన్ రెడ్డి, పీచు మౌనిక,మహంకాళి సౌజన్య,నాయకులు గద్దం ఎల్లారెడ్డి, రఘుపతి,సన్నీ,శ్రీకాంత్, ఉన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- కోనరావుపేట మండల కేంద్రంలో మార్గదర్శి స్కూల్ విద్యార్థుల అవగాహన ర్యాలీ

సూర్య, కోనరావుపేట



మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై యువత, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో మార్గదర్శి హైస్కూల్ విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని అన్నారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణకు కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నా లేదా విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, మార్గదర్శి విద్యానికేతన్ కరస్పాండెంట్ మండల చిరంజీవి, ప్రధానోపాధ్యాయురాలు పూర్ణిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీకి బొగ్గు నీరు వద్దు...త్రాగునీరు అందించండి

- టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య

సూర్య, సెంటినరీ కాలనీ



సెంటినరీ కాలనీలో నివసించే సింగరేణి కార్మికులకు కనీస అవసరాలలో భాగమైన మంచినీటి సరఫరా సౌకర్యాన్ని యాజమాన్యం కల్పించలేక పోతుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-3, ఏపీఏ ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య అన్నారు. సెంటినరీ కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆర్జీ-3 యాజమాన్యం ఓసీపీలలో ఉన్నటువంటి కలుషిత నీటిని సరఫరా చేస్తుంది. ఈ నీటి వలన కార్మిక కుటుంబాలు చాలా ఇబ్బందులు,చర్మవ్యాధులతో పాటు అనారోగ్యాలకు గురి అవుతున్నారు. సెంటినరీ కాలనీ నివసించే కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని, కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం గోదావరి నీటిని సరఫరా చేయాల్సిందిగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోరుతున్నది. ఓసీపీలలో టన్నులకొద్దీ వాడే పేలుడు పదార్థాలు, భారీ యంత్రాలలో వాడే ఆయిల్ గ్రీస్, కాలుతున్న బొగ్గు నుంచి బూడిద గ్యాస్ వంటివి నీటిలో కలవడం వలన ఈ నీరు ఎక్కువగా కలుషితమయితుందని అన్నారు.ఇప్పటికైనా ఆర్జీ-3 యాజమాన్యం సెంటినరీ కాలనీ కార్మిక కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తూ గోదావరి నీటిని సరఫరా చేయాల్సిందిగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో కార్మిక కుటుంబ సభ్యులతో కలిసి ఆర్జీ-3 జిఎం ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి,సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, కేశవరావు, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు,గట్టు శ్రీనివాస్,ఫిట్ సెక్రటరీలు గిటుకు శ్రీనివాస్, వేముల రవిశంకర్, వివి గౌడ్,సైండ్ల సత్యనారాయణ, డివిజన్ నాయకులు అల్లం తిరుపతి, దాసరి మల్లేష్, సుద్దాల తిరుపతి, సందీప్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 16న జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా ను జయప్రదం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు దేశ కార్మిక వర్గంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని, నాలుగు లేబర్ కోడుల రద్దుకై ఈ నెల 16వ తేదీన పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా పోస్టర్ ను (ఐఎఫ్ టీయూ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను వచ్చే



ఏప్రిల్-01వ తేదీ నుంచి బీజేపీ ప్రభుత్వం అమలుకు పూనుకున్నదని, ఫలితంగా కార్మిక వర్గం భవిష్యత్తు, వారి జీవితాలు అంధకారం అవుతాయన్నారు. ఈ విషయాన్ని బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పట్ల జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 16వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా ను నిర్వహించడం జరుగుతుందని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) నాయకులు కే.రాజేశ్వరి, రామగిరి మదనమ్మ, ఈ. లింగయ్య, జి.స్వామి, ఎస్.నాగరాజు, అక్కపాక రాయమల్లు, జి.కొమురమ్మ ,ఈ.రజిత, పెద్ద లక్ష్మి, లింగయ్య, రాణి, పెద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్రాస్తాన్ దారికి మోక్షం..

**- సీసీ రోడ్డు పనులకు అంకురార్పణ**

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు (కబ్రాస్తాన్) వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు సాధ్యమయ్యాయని తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నూతన పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముస్లిం పెద్దలు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వార్డులో రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నందుకు ప్రభుత్వానికి, మున్సిపల్ పాలకవర్గానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ముస్లిం మైనారిటీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూరి బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని కేజీబీవీ పాఠశాలను ఎంపిడిఓ బ్రి శైలజారాణి ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన ఏర్పాట్లపై ప్రత్యేకంగా పరిశీలన నిర్వహించారు. పాఠశాల వంటగదిని పరిశీలించి, అక్కడ పని చేస్తున్న కుక్‌ను అడిగి ఈ రోజు విద్యార్థులకు ఏమి వండుతున్నారో తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత మరియు పోషకాహార ప్రమాణాలను కూడా పరిశీలించారు. విద్యార్థులు సమయానికి మరియు సరైన విధంగా భోజనం అందుకుంటున్నారా అనే విషయాన్ని తెలుసు కునేందుకు పాఠశాల సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం అమలు విధానంపై పరిశీలించారు. విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాలలో అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సూచించారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థులను కలిసి వారి పరీక్షల ప్రిపరేషన్ ఏ విధంగా జరుగుతుందని పరిశీలించారు. అందరూ బాగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.

## అజిత్ రెడ్డి శ్యాం కుమార్ రెడ్డిల సామాజిక సేవలు ఆదర్శం..

**- కొక్కెరకుంట పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు..**

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో 25 వేల రూపాయల విలువగల వాటర్ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం తౌటు అజిత్ రెడ్డి మరియు పబ్బతి శ్యాముకుమార్ రెడ్డి వారి సహకారంతో యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రైనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్యూరిఫైడ్ మిషన్ ను అందించిన దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల కుమార్ మాజీ ఎంపీపీ జవ్వాజి హరిష్ బత్తిని అజయ్ వార్డు సభ్యులు గొల్లే రాజు సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు బత్తిని రాజేశం, బత్తిని సత్యనారాయణ, సుదగోని రాజయ్య, జెరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాలకృష్ణారెడ్డి ఎండిముజీబ్ అహ్మద్ కె రమాదేవి ఎ జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండం మగువ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా అర్చన

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం మగువ లయన్స్ క్లబ్ 2026-2027 సంవత్సరానికి గాను ఇరిగేషన్ శాఖలో ఇంజినీర్‌గా పనిచేస్తున్న అర్చన-సంతోష్ రావు అంబటిను అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. చార్టర్ ప్రెసిడెంట్ సోమరపు లావణ్య, పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మి వాణి, జోన్ చైర్పర్సన్ జి.సునీత ఆధ్వర్యంలో క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సెక్రటరీగా ఎతిరాజ్ భవాని, ట్రెజరర్‌గా చిందం స్వరూప పటేల్ ఎన్నికయ్యారు. అలాగే క్లబ్ వైస్ ప్రెసిడెంట్లుగా శశికల, సద్గుణ, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా గాలి సునీత నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సుష్మ సింగ్, బీనా సింగ్, రజిత, పద్మ, జ్యోతి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు అర్చన మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో మహిళా సాధికారతకు తోడ్పడే కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి మగువ లయన్స్ క్లబ్ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. క్లబ్ సభ్యులు నూతన అధ్యక్షురాలు, కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ, వారి నాయకత్వంలో క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



## ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా 'పోస్ట్ కార్డుల ఉద్యమం'

**- కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ పిలుపు**

**సూర్య,కోరుట్ల,**

రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన మరియు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించడమే ధ్యేయంగా ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రాంగణంలో జగిత్యాల న్యాయవాది నాగరెడ్డి మధుసూదన్ రెడ్డి సౌజన్యంతో చేపట్టిన "పోస్ట్ కార్డు ఉద్యమాన్ని" ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు మధుసూదన్ రెడ్డి ప్రారంభించిన ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ఎంతో హర్షణీయమని కొనియాడారు. కేవలం చట్టాల ద్వారానే కాకుండా, ప్రజల్లో చైతన్యం రావడం ద్వారానే ప్లాస్టిక్ రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## టీపీసీసీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలికి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

**సూర్య, వెల్లటూర్**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా ఎర్రబెల్లి స్వర్ణ నియమితులైన సందర్భంగా వెల్లటూర్ మండలం కిష్టనాపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ లోని గాంధీభవన్ లో ఆమె ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు దుంపేట సత్యం,నాయకులు మాచర్ల రాజేందర్,పిట్టల వీరేశం,సమంతుల ప్రసాద్,రాజు,పోచయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై లైంగిక దాడినిందితుడి అరెస్ట్.

**- ప్రేమ పేరుతో మోసం.పోక్సో కేసు నమోదు.**

**- డిఎస్పి ఏ. శ్రీనివాసులు.**

**సూర్య, చందుర్తి**

మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకుని, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల వేణు కుమార్ (36) తండ్రి నర్సయ్య, వృత్తిరీత్యా ఏసీ మెకానిక్ హెల్పర్‌గా పనిచేస్తున్నాడు.ఇతను ఒక మైనర్ బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి నమ్మించి, ఆమెపై శారీరక దాడికి పాల్పడ్డాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జె. రమేష్ నిందితుడిపై కిడ్నాప్ పోక్సో కేసులు నమోదయ్యాయని కేసు దర్యాప్తులో భాగంగా గురువారం నిందితుడు వేణు కుమార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతడిని కోర్టులో హాజరుపరిచి జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఎ. శ్రీనివాసులు పాత్రికేయుల సమావేశం లో తెలిపారు . మహిళలు, మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా అరాచకాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థినిని అభినందించిన జిల్లా విద్యాధికారి- శారద

**- ఆత్మవిశ్వాసం ధైర్యం ఉంటే మనం ఏదైనా సాధించగలం - కరస్పాండెంట్ నజీర్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెర్సాన్ స్టూడియో కూకట్పల్లి హైదరాబాదులో మనం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో పెగడపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న ఓజ్హా నిత్య డ్రాగన్స్ కుంగ్-ఫు సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో నైపుణ్యాన్ని ప్రదర్శించి,రేసింగ్ స్టార్ గర్ల్అవార్డు తీసుకుంది.అవార్డు తీసుకున్న ఓజ్హా నిత్యకు పెద్దపెల్లి జిల్లా విద్యాధికారిణి (డిఇఓ) శారద,మెడలు వేసి ట్రోఫీ సర్టిఫికేట్ అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నజీర్,గ్రాండ్ మాస్టర్ కొండిల సదానందం పాల్గొన్నారు.పెద్దపల్లి జిల్లా విద్యాధికారిని శారద మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డుసు తీసుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నజీర్ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారు. జాతీయ కరాటే పోటీలలో విజేతలుగా నిలబడిన విద్యార్థులని అభినందించారు. సన్ షైన్ లర్నింగ్ స్కూల్ పెగడపల్లి విద్యార్థుల ఉన్నత స్థాయికి చేర్పించడమే వారి లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శారద సూపరిండెంట్ శ్రీధర్ ,డి సీ ఈ ఓ కవిత,డి వై ఎస్ ఓ సురేష్ , సురేందర్ , సీనియర్ అసిస్టెంట్ చంద్ర కిరణ్ పైసల్ రాజ్ కుమార్ మరియు ఓజ్హా శ్రీనివాస్ పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## మద్యం మత్తులో 100కు కాల్.. కేసు నమోదు..

**సూర్య, గంభీరావుపేట**

మద్యం మత్తులో 100కు కాల్ చేసి పోలీసుల సమయం వృధా చేసిన ఓ యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన కృష్ణకాంత్ ఈనెల 11న అర్ధరాత్రి అనవసరంగా పలుమార్లు 100 కు డయల్ చేసి గొడవ జరగకపోయినా జరిగినట్లు ఫోన్ చేస్తూ పోలీసుల సమయాన్ని దుర్వినియోగం చేయగా అక్కడికి చేరుకున్న బ్లూకోల్ట్ పోలీసులతో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకపరచాడని,నర్మాల గ్రామానికి చెందిన కృష్ణకాంత్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ పి.అనిల్ కుమార్ తెలిపారు.అత్యవసర సమయంలో మాత్రమే 100కు కాల్ చేయాలని అనవసరంగా కాల్ చేసి విధులకు ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన విద్యాధికారి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాధికారి అంజిల్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సులువుగా చదవడం రాయడం వచ్చే విదంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల రికార్డులు,విద్యార్థుల ఉపాధ్యాయుల,హాజరు రికార్డులను తనిఖీ చేసి పర్యవేక్షించారు.విద్యార్థులకు నాణ్యమైన రుచికర భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తెలిపారు.వీరి వెంట ఉపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయ బృందం,సిఆర్పి ఉన్నారు.

# గ్రామాభివృద్ధి సాధనలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**- ఎంపిడివో పద్మజ**

**- వార్డు సభ్యులకు శిక్షణ తరగతులలో మహిళా, శిశు సంక్షేమ శాఖ సేవలపై విస్తృత అవగాహన**

**- టోల్ ఫ్రీ నెంబర్ల వినియోగంపై సూచనలు**

**సూర్య జూలపల్లి**

గ్రామాల అభివృద్ధి సాధనలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపిడివో పద్మజ అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల కోసం నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు వివిధ సంక్షేమ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ సేవల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పద్మజ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సాధనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హులకు చేరేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని, గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి, పోషణ్ అభియాన్



కోఆర్డినేటర్ కె. అనిల్ కుమార్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త దయా అరుణ, జెండర్ స్పెషలిస్టు జె. సుచరిత, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ శ్రీమతి వి. శ్యామలలు మాట్లాడుతూ పుట్టబోయే శిశువు నుండి వృద్ధుల వరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ సేవల గురించి వివరించారు. అలాగే పిల్లల సంరక్షణ, మహిళల భద్రత, ఉన్నత విద్య ప్రాముఖ్యత, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు వంటి అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. అంగవైకల్యం తో బాధపడుతున్న విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న విషయాన్ని తెలియజేసి, అటువంటి విద్యార్థులను గుర్తించి వారికి సహాయం అందేలా వార్డు సభ్యులు సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్లు 1098 (బాలల సహాయం), 181 (మహిళా హెల్ప్లైన్), 155326, 14567, 15100, 112 (అత్యవసర సేవలు), 14416 వంటి సేవలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో బాలల రక్షణ, మహిళల సంక్షేమం, కుటుంబ సంక్షేమం కోసం ఈ సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని, గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి. శేషయ్య సూరి, అంగన్వాడీ టీచర్లు గడ్డం, శైలజ, బుదారపు ఉమా, కొండ అలేఖ్య, సత్యమ్మ, పంచాయతీ కార్యదర్శులు మోహన్, అంజద్ పాషా, మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**- ఎలాంటి భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

**- ఒత్తిడి నీ అధిగామించి పరీక్షలకు సిద్ధం కావాలి - డీసీపీ బి. రామ్ రెడ్డి**

**సూర్య ఓదెల**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనతో పాటు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఓదెల మండలంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ-విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఓదెల మోడల్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి హాజరై విద్యార్థులకు పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి వి బి రామ్ రెడ్డి ఐపీఎస్, పెద్దపల్లి ఎసిపి జి. కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ...పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన



ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డి సి పి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు. ఒత్తిడి ని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారని, వారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారని కావున వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు. డిసిపి, ఏసిపి, ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమం లో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ, మోటివేషన్ స్పీకర్ నరసింహా రెడ్డి, పద్మ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబయ్య జిహెచ్ఎం హెచ్ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహెచ్ఎం జడ్. పి. హెచ్. ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, జి శ్రీనివాస్ ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్ ఓదెల, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులను ఉపయోగించాలి

**- రైతులు పంట మార్పిడి పద్ధతులను పాటించాలి - వ్యవసాయ సంచాలకులు నరసింహుల అంజనీ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులు పంట మార్పిడి పద్ధతులను, రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని మంథని వ్యవసాయ సంచాలకులు నరసింహుల అంజనీ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు, మహిళా రైతులకు వరిలో మేలైన వంగడాల ఎంపిక, నానో ఫెర్టిలైజర్స్ ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెన్ లో పెంచుకునే పంటల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన వ్యవసాయ



విధానాలను రైతులు అలవర్చుకోవాలన్నారు. పచ్చిరొట్ట పంటలు, పప్పు దినుసులు పొలంలో కలియదున్ని జీవన ఎరువులను వాడటం వల్ల భూమి యొక్క కర్బన శాతం పెంచుకోవచ్చు అని, పోషకాల లభ్యతను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. యూరియా తగు మోతాదులో వాడుకుంటూ నానో ఫెర్టిలైజర్స్ వాడడం ద్వారా పెట్టుబడి తగ్గడమే కాక మంచికి దిగుబడి పొందడంతో పాటు లాభం పొందవచ్చన్నారు. ఉద్యానవన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సువర్ణ, డా. ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ లో ఆకుకూరలు వంకాయ టమాట పెంచడం ద్వారా కుటుంబం ఆరోగ్యంతో పాటు భావితరాలకు మేలు జరుగుతుందని తెలిపారు. కెవికె రామగిరిఖిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ యార వెంకన్న, డా. పిల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ భూసార పరీక్షలు వాటి లాభాలు, పుట్టగొడుగుల పెంపకం, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ మహిళలు కిచెన్ గార్డెన్ లో ఆకుకూరలు పెంచడం ద్వారా రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏపీఎం పద్మ, గుడికందుల అరవింద్, వేల్పుల నవీన్, రైతులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**





తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి నరేష్ గౌడ్ నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శిగా రవి కలెక్టరేట్ డిసిఓ, జిల్లా అధ్యక్షులుగా ఒల్లె శ్రీనివాస్ యాదవ్ (స్కూల్ అసిస్టెంట్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెండె సంపత్ (హెచ్ డబ్ల్యూఓ), జిల్లా కోశాధికారిగా ప్రేమ్, పిఎఓ జిల్లా ఉపాధ్యక్షులుగా పీ. శ్రీనివాస్, సాయి చరణ్ ల్యాండ్స్ సర్వే జాయింట్ సెక్రటరీగా సాయి చరణ్, రఘుపతి, ఇరిగేషన్ మహిళ ఉపాధ్యక్షురాలుగా కె. వనజ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఒల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ సిపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే లక్ష్యంగా పెద్దపల్లి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరినీ ఏకం చేస్తూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో పాత పెన్షన్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశువులకు గాలికుంట వ్యాధుల నివారణకు వ్యాక్సిన్లు

**- సర్పంచ్ రేకుల జ్యోతి రఘు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ వార్త. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో పశువులకు గాలి కుంట



వ్యాధి నివారణ వ్యాక్సిన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ రేకుల జ్యోతి రఘు మరియు పశువుల వైద్యుల యొక్క ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేకుల జ్యోతి రఘు మాట్లాడుతూ ఈ వ్యాధి గ్రామీణ ప్రాంతాలలో ఆవులు, ఎద్దులు, మేకలు, గొర్రెలలో వేగంగా వ్యాప్తి చెందుతుందని, ఇది అంటువ్యాధి కావడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తదనంతరం ప శువుల వైద్యులు జి. సురేష్ సిహెచ్ రమేష్ లు మాట్లా డుతూ పశువులకు జ్వరం రావడం, నోటిలో పుండ్లు కావడం, నాలుక, పెదవుల వద్ద బుడగలు రావడం, కాళ్ల గిట్టల వద్ద గాయాలు ఏర్పడడం లాంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. పశువుల కొట్టాల ను శుభ్రంగా ఉంచుకోవాలని వీటిలో ఏవైనా ఇలాంటి లక్షణాలు ఉన్న, అనారోగ్య సమస్యలు ఉన్న వెంటనే పశువుల ఆసుపత్రికి తీసుకురావాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపసర్పంచ్ మేడి అశోక్, వార్డు సభ్యులు, పాలకవర్గం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు పుస్తకాల్ని ఇష్టపడి చదవాలి

**- ఎంఈఓ మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పాఠశాల పిల్లలు తమ పుస్తకాలను ఇష్టపడి చదవాలని, అప్పుడే వారికి చదువు బాగా వస్తుందని శ్రీరాంపూర్ మండల



విద్యాధికారి సిరిమల్ల మహేష్ కోరారు. బుధవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రార్ధన సమయానికంటే ముందే అక్కడికి చేరుకొని, పిల్లలతో ముచ్చటించారు. పాఠశాల పిల్లల చేత పాఠ్యపుస్తకాలను చదివించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అయిదో తరగతి పిల్లలకు తెలుగు వ్యాకరణాంశాలను బోధిస్తుండగా, ఎంఈఓ అతని బోధన శైలిని పరిశీలించారు. వివిధ రకాల వ్యాకరణ ప్రక్రియలను పిల్లలకు చక్కగా బోధిస్తున్న ఈర్ల సమ్మయ్యను ఆయన అభినందించారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు చక్కని బోధనను అందిస్తూ, వారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నారని, ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. సకల సౌకర్యాలతో పాటు చక్కని బోధననందిస్తున్న ఊషన్నపల్లి పాఠశాలలోనే పిల్లలందరినీ చేర్పించాలని ఎంఈఓ తల్లిదండ్రుల్ని కోరారు. అనంతరం ప్రీ ప్రైమరీ తరగతికి వెళ్లి, పిల్లల్ని పలు ప్రశ్నలు అడుగుతూ సమాధానాలు రాబట్టారు. పిల్లల చేత పాఠ్యాంశాలను చదివించారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎర్ల స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# తడి చెత్తతో కంపోస్ట్, బయోగ్యాస్ తయారీకి చర్యలు

## - చెత్తను రోడ్లపై, కాలువల్లో వేస్తే కఠిన చర్యలు - నగర మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని**

తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా రీసైక్లింగ్ చేయడానికి కూరగాయల వ్యర్థాలను ప్రత్యేక డబ్బాల్లో నిల్వ చేసి మునిసిపల్ పారిశుద్ధ్య వాహనాలకు అందించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను కోరారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం శివాజీ నగర్ కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గౌతమి నగర్‌లో ఉన్న కంపోస్ట్ యార్డ్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పండ్లు, కూరగాయల వ్యర్థాలను కంపోస్ట్ ఎరువుగా, బయోగ్యాస్‌గా మార్చేందుకు రీసైక్లింగ్ ప్రక్రియను మార్కెట్ ప్రాంతంలోనే ఆన్‌సైట్‌లో చేపట్టేందుకు త్వరలో చర్యలు చేపడతామని చెప్పారు. ప్రతి ఇంటిలో,



షాపులో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి డబ్బాల్లో నిల్వ చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్‌లో కూరగాయల వ్యాపారులతో కరచాలనం చేస్తూ స్వచ్ఛ మార్కెట్-స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని కోరారు. అనంతరం మార్కెట్ సమీపంలోని పెద్ద కాలువను పరిశీలించారు. రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అందరూ భాగస్వాములు కావాలని మేయర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రం వద్ద నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో పాల్గొన్నారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న ఈ సానిటేషన్ డ్రైవ్‌లో ట్రాన్స్‌జెండర్లు భాగస్వాములై పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ప్రజలందరూ ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తదుపరి నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణను పరిశీలించిన మేయర్, కార్యాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనంతో అందమైన ల్యాండ్‌స్కేప్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు తిప్పారపు మానస, కల్వల పద్మావతి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ రావు, సీడీపీవో అలేఖ్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జమున తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ వాణి పాఠశాల

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనీల్ కుమార్

**సూర్య. ఇల్లంతకుంట.**

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇల్లంతకుంట శ్రీ వాణి ప్రయివేటు పాఠశాల యాజమాన్యం పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనీల్ కుమార్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటపూర్ నుండీ తిప్పాపూర్ గ్రామ శివారులో శ్రీ వాణి పాఠశాలకు సంబంధించిన గల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడపటం వల్లనే పొలంలోకి దూసుల్లెందన్నారు. గతంలో అదే డ్రైవర్ అతివేగంతో వెళ్ళడాన్నీ గమనించి పలు సందర్భాల్లో పాఠశాల యాజమాన్యం, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చూసి చూడనట్లుగా వ్యవహరించటం జరుగుతుందన్నారు. శ్రీ వాణి పాఠశాల భవనం



కు చుట్టూ ఫినిషింగ్ లేకపోవటం విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా భవనంకు ఎలాంటి సెఫ్ట్ లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించి తల్లిదండ్రులు బాధపడుతున్నట్లు తెలిసిందన్నారు. పాఠశాల బస్సులకు ఏలాంటి అనుమతులు లేకుండా రోడ్డు పై నడిపిస్తే ఆర్ టి ఓ వాహనం సీజ్ చేశారని గుర్తు చేశారు. పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కైనట్లు విద్యార్థులకు అన్యాయం చేస్తున్నట్లు ప్రత్యక్షంగా కనిపిస్తుందని ఆరోపించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న శ్రీవాణి ప్రవేట్ పాఠశాలపై ఇప్పటికైనా చర్యలు తీసుకొని భవిష్యత్తులో పునఃపూతంగా కాకుండా చూసుకోవాలని అధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీవాణి ప్రవేట్ పాఠశాల యాజమాన్యంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలను డిమాండ్ చేశారు.

విప్లవాభివందనలతో...

**- మంద అనిల్ కుమార్**
AISF **రాజన్న సిరిసిల్ల**
**జిల్లా కార్యదర్శి**



# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

## - తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ ప్రయోజనాలు, దాచుకున్న సొమ్ము వంటి బెనిఫిట్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలోముఖ్య అతిథి గా పాల్గొన్నారు. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఉద్యోగ విరమణ పొందిన 26 మంది ఉద్యోగులకు సభ్యత్వం అందజేసి 2026 డైరీలను, మెమోంటోలు హరి అశోక్ కుమార్ చేతుల



మీదుగా అందజేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా రాష్ట్రములో 14వేల మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చెందినా వాళ్లకు రావాల్సిన గ్రాట్యూటీ, కమ్యూటెడ్ పెన్షన్, జి. పి. ఎఫ్, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ అన్నీ కలిసి ఒక్కొక్కరికి సరాసరి రూ. 50 లక్షల వరకు ఉంటుందని, ప్రస్తుతం వీరందరికీ నెల వారీ పెన్షన్ మాత్రమే వస్తున్నదని, ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి ఎప్పటికప్పుడు బెనిఫిట్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాతం, నాయకులు పూసాల అశోక్ రావ్, ఎం. డి. యాకూబ్ వెలముల ప్రకాష్ రావు, సంజీవ రావు, సత్యనారాయణ,కట్ట గంగాదర్, పబ్బా శివానందం,కుందేళ్ల మురళి,ఉప్పుగళ్ల మురళి, ఏనుగంటి రాములు, ప్రసాద్, రజాక్, సయ్యద్ యూసుఫ్,ఎం. డి. ఇక్బల్, కరుణ, విజయలక్ష్మి, వీరారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి సత్యనారాయణకు జువ్వాడి శుభాకాంక్షలు

## - గాంధీభవన్‌లో ఘనంగా సన్మానం

**సూర్య కోరుట్ల**

మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయనను కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఆయన మరిన్ని విజయాలు సాధించాలని, పార్టీ బలోపేతానికి ఆయన



సేవలు కీలకం కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని

# చైర్మన్, కమిషనర్ కు వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ చైర్మన్ కట్కం రవీందర్,కమిషనర్ కీర్తి నాగరాజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్ట్ సేవలు అందించుటకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం అత్యంత అవసరం ఉన్నదని, ప్రజలకు,రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు,విద్యార్థి, యువజన,కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం,సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయని,ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా ఆయన కోరారు. పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి,అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి,కమిషనర్ కీర్తి నాగరాజులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్,గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్,ఉప అధ్యక్షులు యాచమనేని కిరణ్ బాబు, సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్,మాజీ అధ్యక్షులు వాసరి రవి, పాత్రికేయులు వాసం లింబాద్రి, గంగాధరి సురేష్,ఇమ్మడి విజయ్ కుమార్,గట్టుపెల్లి నరేష్,ఎండి షాకీర్,గన్నవరం గంగాధర్ పాల్గొన్నారు.

# బీసీ సాధికారిత సంఘ సోషల్ మీడియా అధ్యక్షులుగా ఓరుపుల రాములు యాదవ్

**సూర్య. ఇల్లంతకుంట**



బిసి సాధికారిత సంఘం మానకొండూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు గా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లే గ్రామానికి చెందిన ఓరుపుల రాములు యాదవ్ ను నియమించినట్లు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, బీసీ సాధికారిక సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేందర్ లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తన నియమించిన రాష్ట్ర అధ్యక్షులు, ఉత్తర జిల్లాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సాధికారతే బిసి లను చైతన్యం చేస్తానని పేర్కొన్నారు.

# పెళ్లి పేరుతో మోసగించిన వ్యక్తి రిమాండ్

**సూర్య, వేములవాడ:**

వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నా, ఆ విషయాన్ని దాచిపెట్టి తోటి ఉద్యోగినిని ప్రేమ పేరుతో నమ్మించి గర్భవతిని చేసిన ఓ కిలాడీ వ్యక్తిని వేములవాడ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల (అలియాస్ ఉగిల) పవన్ కళ్యాణ్ (28), వేముల వాడ పట్టణంలోని సాయినగర్‌లో నివసిస్తున్నాడు. ఇతను పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. నిందితుడికి ఇదివరకే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, అదే ఆసుపత్రి లో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగితో చనువుగా ఉంటూ, తనపై ప్రేమ ఉన్నట్లు నమ్మబలి కాడు. పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఆమెపై పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. దీంతో సదరు బాధితురాలు గర్భం దాల్చింది. నిందితుడి అసలు స్వరూపం తెలుసుకున్న బాధితురాలు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు అధికారి, వేములవాడ ఎస్డిపిఓఏ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం నిందితుడు పవన్ కళ్యాణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.